కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
గురువారం 10, ఏప్రిల్ 2025 | 16 పేజీలు

## హనుమాన్ పూజలో పాల్గొన్న కెటిఆర్



16లో..

**మళ్ళీ పాత కథే:**

పాత గుడ్డకు కొత్త బట్ట అతికిన చందంగా జిల్లాలో పరిస్థితులు నెలకొన్నాయి.. గత ప్రభుత్వ హయాంలో అధికారులు ప్రజాప్రతినిధుల చెప్పుచేతల్లో ఉండేవారు.పోస్టింగ్ ల కోసం లేఖలు ఇవ్వడం సంప్రదాయంగా కొనసాగింది.నేతల కనుసన్నల్లో పనిచేస్తూ వారి అక్రమ కార్యకలాపాలకు వంతపడుతూ పోలీసులు విధులు నిర్వహించారు. ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల విధి నిర్వహణ, బదిలీల్లో జోక్యం ఉండదని చెప్పి మాట అంతలోనే మార్చింది.ప్రస్తుతం అధికారుల బదిలీల్లో నేతల జోక్యం మరి ఎక్కువైంది..ముఖ్యంగా కిందిస్థాయి నేతల మాటకు విలువిస్తూ పూర్తిస్థాయి కాలపరిమితి విధులు నిర్వహించకుండానే అధికారుల బదిలీలు చేసేందుకు..

2 లో..



# కిస్సా కుర్సీకా

**పోలీస్ పోస్టింగ్స్ నేతల పైరవీలు**

**పాత కథే పునరావృతం కానుందా..!**

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: ఆ శాఖలో పోస్టింగ్స్ పైరవీలకు అడ్డు అదుపు లేకుండా పోయింది... ఖాకీలు డబ్బులు పట్టుకొని పోస్టింగ్స్ కోసం సిద్ధంగా ఉంటే మరోవైపు రాజకీయ నేతలు వారికి అనుకూలంగా ఉన్నవారి కోసం పైరవీలు, కరీంనగర్ జిల్లాలో మొదలు పెట్టారని సమాచారం... అసలు పోలీస్ పోస్టింగ్స్‌లో ఇంత గందరగోళం, సందిగ్ధత ఎందుకు నెలకొంది అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి... పోలీస్ శాఖలో బదిలీలు తప్పనిసరి కావడంతో అధికారులంతా స్థానిక నేతల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. రాజకీయ నేతలు కూడా పోలీస్ స్టేషన్ అధికారులు తమ చెప్పుచేతల్లో ఉంటే ఏదైనా చేయవచ్చనే ధీమాతో ఎమ్మెల్యేల చుట్టూ మంత్రుల చుట్టూ తిరుగుతూ పైరవీలు చేస్తున్నారు. ఇప్పటికే పోలీస్ బదిలీలకు రంగం సిద్ధం కావడం వెనక స్థానిక నేతలు చక్రం తిప్పినట్టు తెలుస్తుంది. కాసుల చుట్టూ తిరుగుతున్న ఖాకీల బదిలీలపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం....





### కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిఉత్సవాలు

## ఘనంగా నిర్వహించాలి

- 11 నుండి 13 వరకు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు
- భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలి
- రెండు లక్షల పైన భక్తులు వచ్చే అవకాశాలు
- అధికారుల సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



### జిల్లాలో మొదలైన

## యాసంగి వరి కోతలు

- 240 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లాలో లక్షా 78 వేల ఎకరాల్లో వరిసాగు
- 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సన్నాహాలు
- మహిళ సంఘాల ఆధ్వర్యంలోనే 191 కేంద్రాలు
- కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, కలెక్టర్లు



16లో..

### అక్రమ కట్టడాలను కూల్చివేసిన

## రెవెన్యూ అధికారులు



2 లో..

భీమారం, ప్రభాతవార్త : భీమారం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ **1308** లో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని అట్టి భూమిని పరిరక్షించాలని కోరుతూ ఈనెల **7** సోమవారం వార్త దినపత్రికలో కంచె చేను మే(పి)స్తోందా ? అనే శీర్షికపై కథనం ప్రచురితం అయ్యింది. దీనికి మొదటగా స్పందించిన గ్రామస్తులు, రైతులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ కబ్జాల పర్వం పై తహశీల్దార్ స్పందించి మేడిపల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు నడుమ ప్రభుత్వ భూమిలో ఏర్పాటుచేసిన కట్టడాలన్నింటిని కూల్చివేశారు.

**అధికారుల చర్యలతో ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు, రైతులు**

# కిస్సా కుర్సీకా

మొదటి పేజి తరువాయి..

రంగం సిద్ధం చేశారు.గతంలో పని చేసిన పోలీసు కమిషనర్ రాజకీయ బదిలీలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారు. ఇప్పుడు పరిస్థితి మారింది.కమిషనర్ మారడంతో గతంలో అవినీతికి పాల్పడి కోట్లకు పడగలెత్తిన అధికారులు నేతల చుట్టూ తిరుగుతూ పైరవీలు చేస్తున్నారు.వారికి స్థానిక నేతల అందదండలు, మాటసహాయం కూడా తోడవడంతో జాబితా సిద్ధమైంది.గత 14 నెలలు పోలీస్ పోస్టింగ్స్, బదిలీల్లో ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అన్న చందంగా తయారైంది. ఏ ప్రామాణికతతో పోస్టింగులు ఇస్తారు..ఎప్పుడు బదిలీ అవుతుందో అని కొంతమంది అధికారులు బిక్కు బిక్కు మంటూ ఉండగా మరి కొంతమంది మంచి ఆదాయం సమకూర్చే పోస్టింగ్స్ మావే అని నిశ్చింతతో ఉన్నారు....

### పునరావృతమయ్యేనా:

గతంలో పోస్టింగులు ఇప్పించి మరి తమ అక్రమాలకు అడ్డు లేకుండా చేసుకొని ఎదిగిన నేతలు ప్రభుత్వం మారగానే కటకటాల పాలైన సంగతి తెలిసిందే..తాజాగా అధికార పార్టీ నేతలు తిరిగి ప్రభుత్వ అధికారుల బదిలీల్లో జోక్యం చేసుకోవడం వెనక పాత కథే పునరావృతం అవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఇదిగో సాక్ష్యాలు:

తిమ్మాపూర్ పోస్టింగ్ విషయంలో ఓ మంత్రి, ఎమ్మెల్యేతో మాట్లాడి తమకు అనుకూలంగా ఉండే వ్యక్తి కోసం స్థానిక నేతలు చక్రం తిప్పారు. గన్నేరువరం పోస్టింగ్ విషయంలో కూడా రెండేళ్లు చేయని ఎస్ఐ నీ బదిలీ చేసి అగ్రవర్ణ అధికారికి పోస్టింగ్ ఇప్పించేందుకు యువ నేత చక్రం తిప్పారు. మానకొండూరు, తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్ పోస్టింగ్ కోసం కూడా తీవ్రమయిన పోటీ ఉండటంతో మంత్రి సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వడానికి రంగం సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం.. కరీంనగర్ టౌన్ పరిధిలో ఉన్న మూడు పోలీస్ స్టేషన్ ల అధికారుల బదిలీ కూడా తప్పనిసరి అయినట్లు తెలుస్తోంది .గతంలో మంత్రి చెప్పిన వారికి పోస్టింగ్స్ బదిలీ చేయకుండా, కేవలం నిజాయితీ, నిబద్ధతే కొలమానంగా గత పోలీస్ కమిషనర్ వ్యవహరించారు. అందులో భాగంగానే మంత్రి చెప్పిన వారి పేర్లను తిప్పి పంపారు.ఇప్పుడు ఆ అధికారులకు పోస్టింగ్ ఇవ్వాలని మంత్రి నిర్ణయించినట్లు సమాచారం. ఇక ఇదంతా ఒక ఎత్తు అయితే..బదిలీ పై వచ్చిన పోలీస్ అధికారులు న్యాయాన్ని కాపాడుతూ, ప్రజలకు అండగా నిలుస్తారా...లేక ప్రజాప్రతినిధుల కొమ్ముకస్తారా..అంటే కాసులు పెట్టీ తెచ్చుకున్న పోస్టింగ్ మరి ఎవరికి న్యాయం జరుగుతుందో పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదనే చెప్పుకోవచ్చు...

ఏది ఏమైనప్పటికి రాజకీయ నేతలతోపాటు వారి అనుచరుల పైరవీలు ఎలా ఉన్నప్పటికీ అధికారుల బదిలీల వ్యవహారంలో పోలీస్ శాఖ అప్రతిష్ఠ పాలు అవుతుంది.. జిల్లా పోలీసు శాఖలో బదిలీలు, పోస్టింగ్స్ పై పోలీస్ బాస్ కూడా ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం..మరి ఎటువంటి రాజకీయ ఒత్తిడికి తలొగ్గని పోస్టింగ్స్ జరుగుతాయో లేదో అనే చర్చ జిల్లాలో కొనసాగుతోంది..

## అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

మొదటి పేజి తరువాయి..

ప్రభుత్వ భూమి పరిరక్షణకు కృషిచేసిన తహసిల్దార్ చర్యల పట్ల ప్రజలు, గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన మండలంలో గల ప్రభుత్వ భూములు కబ్జా గోరి కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల్లో నూతన మండలాలకు సంబంధించిన కార్యాలయాల సముదాయాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపురం ఆరోగ్య ఉపకేంద్రంలో బుధవారము క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టీబీ సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్ సదస్సు నిర్వహించారు. దీర్ఘకాలిక షుగర్, క్యాన్సర్ వ్యాధులు, పొగాకు తీసుకునే వారు అధిక సంఖ్యలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశాలున్నట్లు తెలిపారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, వున్న వారు క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్టుగా గుర్తించాలన్నారు. వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, క్యాంపు నందు 50 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేయడంతోపాటు, 20 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయినా వారికి 6 నెలల పాటు ఉచితంగా పరీక్షలు, మందులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తుతులకు నెలకి 1000 రూపాయల పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో సి హెచ్ ఓ రమేష్, నోడల్ సూపర్వైజర్ అమరావతి, ఏఎన్ఎంలు రాణి, ఎం ఎల్ హెచ్ పి అనూష, ఆశా కార్యకర్తలు దేవలక్ష్మి , మాజీ సర్పంచ్ భూమరాజం, మాజీ ఎంపీటీసీ పరిషరాములు తోపాటు వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో కాంగ్రెస్ నేత మందాటి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ మేరకు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో కాంగ్రెస్ నేతలు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను, రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపించారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.రాజ్యాంగాన్ని విచ్చినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటిలకు అమలు చేస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తుందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడే ధ్యేయంగా సాగిన పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలోని ఏవోలు, ఏఈవోలు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. ధాన్యం సేకరణ తేమశాతం గుర్తింపు, టోకెన్ల పంపిణీ, క్రాప్ బుకింగ్, మట్టి నమూనాల సేకరణ, విత్తనాల సేకరణ రైతు బీమా పిఎం కిసాన్ తదితర అంశాలపై జిల్లాలోని ఏవోలు, ఏఈవోలతో జిల్లా సమీకృత కార్యాలయం జిల్లా కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం,శిక్షణ అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపంట కోతలు పూర్తి అయిన రైతులకు టోకెన్లు అందజేయాలని, దానికి అనుగుణంగా ధాన్యాన్ని తేమ శాతం గుర్తించి కొనుగోలు చేయాలని ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని వ్యవసాయ అధికారులు రైతులకు తమతమ పరిధిలోని రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, రైతులకు సాగులో వస్తున్న ఆధునిక పద్ధతులు, మెలకువలు ఉత్పత్తి పెంచే సలహాలు సూచనలు అందించాలని సూచించారు. మట్టి నమూనాల సేకరణ, విత్తనాల ఎంపిక తదితర అంశాలపై తమ పరిధిలోని గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించాలని ఆదేశించారు. రూ. 2500 విలువైన ఎరువుల బస్తాలు ప్రభుత్వం సబ్సిడీపై 266 రూపాయలకు అందజేస్తుందని తెలిపారు.రైతులు కూడా ఒక ఎకరాకు రెండు బస్తాల యూరియా వినియోగిస్తే సరిపోతుందని తెలిపారు. ఎక్కువ మోతాదులో ఎరువులు వేస్తే పంట, అలాగే నేలకు కూడా ఇబ్బందులు వస్తాయని రాను రాను నేల నిసారమవుతుందని వివరించారు. అధికారుల సూచనల మేరకు ఎరువులు పురుగు మందులు వాడాలని స్పష్టం చేశారు. రైతులు తమకు ఉన్న నీటి వనరుల అంచనా తో పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఒకే పంటలు ఎప్పుడూ వేయకుండా మార్పిడి చేయాలని పేర్కొన్నారు. స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే లో వడగళ్ల, అకాలవర్షాలతో రైతులు నష్టపోతున్నారని దీనిని నివారించేందుకు రైతులు 10 నుంచి 15 రోజుల ముందే రబీ(యాసంగి) సాగు పనులు మొదలుపెట్టాలని తెలిపారు.జిల్లాలో రబీ(యాసంగి)లో మొత్తం ఒక లక్ష 81 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని వెల్లడించారు. దీనిలో 99!! వారే సాగు చేశారని తెలిపారు. 2000 ఎకరాల్లో మొక్కజొన్న, మూడు వేల ఎకరాలు మిర్చి కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునరావు, జిల్లాలోని ఏవోలు, ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భవ వేడుకలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.రాజన్న సిరిసిల్ల ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సాయి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద 55 వ ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల టీపీసీసీ కో ఆర్డినేటర్ ఆవేజు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేల్పల సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులకు,నిరుద్యోగులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్,పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్,జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్,నియోజకవర్గ అధ్యక్షుడు సాయి,భాను ప్రకాష్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి వెళ్లి తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు,పోకల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి రెడ్డిమల్ల ఆశిర్వాద్,ఉపాధ్యక్షులు బక్కశెట్టి రాజేందర్, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు బోలగం భాస్కర్ గౌడ్,రెడ్డిమల్ల సుకేందర్, సీనియర్ నాయకులు తుపాకుల సత్యనారాయణ, ఇటికల మహేందర్,నక్క అశోక్,కటకం మధుసుధన్, కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి కేటీఆర్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం జరిగిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. కళ్యాణం పురస్కరించుకుని గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్యతోపాటు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ప్రజలు వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

-డీఎస్పీ రఘు చందర్

గొల్లపల్లి ప్రభాతవార్త :

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రార్థన మందిరాల్లో దొంగతనాల నివారణ గుర్చి జిల్లా పోలీసుల విజ్ఞప్తి మేరకు బుదవారం రోజున గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం లో ఏర్పాటుచేసిన 8 సీసీ కెమెరాలను ఆలయ కమిటీ, గ్రామ పెద్దలతో కలసి డిఎస్పి రఘు చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని,నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడు తుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడు తుందన్నారు. గొల్లపల్లి మండలంలోని ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు లో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు



సహకరించాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు లో కృషి చేసిన వారిని డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సి.ఐ రాం నరసింహారెడ్డి , ఎస్.ఐ లు గొల్లపల్లి చిర్ర సతీష్, బుగ్గారం శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ ధర్మకర్త అనంతుల భూమయ్య,ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్షాపరులు, గొల్లపల్లి ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని గ్రామాలను టిబి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష


పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని అన్ని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం స్థానిక సంస్థల పాలనపై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. త్రాగు నీటి సరఫరా, సమ్మర్ క్యాంప్ నిర్వహణ, ఉపాధి హామీ పనులు, గ్రామాలలో, పట్టణాలలో పారిశుధ్యం, టీబీ నివారణ చర్యలు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల,వంటి వివిధ అంశాలపై కలెక్టర్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఏప్రిల్ 11న జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాలలోని ప్రతి వార్డులో 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఎదుగుదల మానిటరింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పిల్లల వివరాలను గుర్తించి ప్రతి శుక్రవారం అందరూ అంగన్వాడీ కేంద్రం వచ్చేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పిల్లవాడు ఎదుగుదల వివరాలను పక్కగా నమోదు చేయాలని అన్నారు. ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం ప్లస్, ఇతర పోషక ఆహారం అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న వెయింగ్ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులను కూడా ఫిజికల్ దరఖాస్తులు సమర్పించాలని, దీని పై గ్రామాలలో టాం టాం ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. యువత ఏర్పాటు చేసే వ్యాపార యూనిట్ల ఆమోదయోగ్యంగా ఉండాలని, అందరు ఒకే రకమైన యూనిట్లు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో పిల్లలతో ప్రతి రోజూ ఎంగేజ్ చేసేందుకు ఆసక్తి ఉన్న డిగ్రీ విద్యార్థులు వాలంటీర్లుగా పని చేసేందుకు ఆసక్తిగా ఉంటే సదరు వివరాలు ఏప్రిల్ 20 వరకు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ సీజన్ లో త్రాగు నీరు సరఫరా ఈ సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రతి వారం మండల స్థాయిలో కన్వెర్జెన్స్ సమావేశం నిర్వహించి త్రాగు నీటి సరఫరా పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మీ గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఉన్న సెమీ ఆర్ఫన్, అనాథ పిల్లల జాబితా మే 10 లోపు అందిస్తే వారిని గురుకుల పాఠశాలలో జాయిన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కంటి చూపు సమస్య, వినికిడి సమస్య ఎవరికైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, అవసరమైన పరికరాలు లేదా శస్త్ర చికిత్స నిర్వహణ చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో టీబీ నివారణ కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీబీ నిక్షయ యాత్ర ద్వారా గ్రామాలలో టీబీ లక్షణాలు గల వ్యక్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మన గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

ఓదెల-(ప్రభాతవార్త):



ఓదెల మండలం పొత్కపల్లి సింగల్ విండో సొసైటీ ద్వారా గోపరపల్లి గ్రామ రైతు యాసం రాజయ్య పంట రుణం తీసుకోగా ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించడంతో పంట రుణం తీసుకున్న కారణంగా వక్తిగత ప్రమాద బీమా ద్వారా 1లక్ష రూపాయల చెక్కును అతని భార్య యాసం మనమ్మ కు స్థానిక నాయకులతో కలిసి చెక్కును అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ,సింగిల్ విండో మాజీ ఛైర్మన్ గోపు నారాయణ రెడ్డి,రెడ్డి రజినీకాంత్, సి ఓ గోలి అంజి రెడ్డి,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర మహోత్సవంలో ఎడ్లబండ్ల పోటీలు

జూలపల్లి,(ప్రభాతవార్త):



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం రోజున శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి జాతర మహోత్సవం,గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలో మొదటి బహుమతి దెబ్బేటి సాయి వెంకట్ పావు తులం బంగారం,రెండవ బహుమతి నేరెళ్ల నరేష్ గౌడ్ 10 తులాల వెండి, మూడవ బహుమతి మాదాసు శంకరయ్య 5 తులాల వెండి గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి దాత అరుకొల్ల శ్రీనివాస్, ద్వితీయ బహుమతి దాత తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, తృతీయ బహుమతి దాత కొండపెల్లి కృష్ణమూర్తి లు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ రైతులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి శివారులోని శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సమీపానగల వాగులో గుర్తుతెలియని ఓ వృద్ధురాలి మృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక పోలీసులు సంఘటన వద్దకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించి కేసు నమోదు చేసి, పోస్టుమార్టం కోసం తరలించారు. మృతురాలు వయస్సు సుమారు 70 వరకు ఉంటుందని, ఆచూకీ తెలిసినవారు స్థానిక పోలీసులను ఆశ్రయించాలని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## తండ్రిని హత్య చేసిన కొడుకుకు జీవిత ఖైదు

రూ. ఆరువేల జరిమానా

ఎండపల్లి ప్రభాతవార్త:

తండ్రిని హత్య చేసిన కొడుకుకి, జీవిత ఖైదు 6000 జరిమానా విధించింది,వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం ఎండపల్లి మండలం గోడిసెలపేట గ్రామ నివాసి, రెబ్బస్ పోచయ్య కు ఇద్దరు కుమారులు తనకు ఉన్న స్థలం ,ఇల్లుని అతని ఇద్దరి కొడుకులకు సమానంగా పంచి ఇచ్చాడు. పోచయ్య తన భార్యతో కలిసి తన పెద్ద కొడుకు లచ్చయ్య ఇంట్లో నివాసం ఉంటున్నాడు. పోచయ్య కు,తన పెద్ద కొడుకు అయిన లచ్చయ్యకు తరచూ గొడవలు జరుగుతుండేవి ఈ క్రమంలో ఇంట్లో నుండి వెళ్లిపోమని గొడవ చేస్తూ ఉండేవాడు. 01.04.2022 రోజున ఉదయం 10 గంటల సమయంలో తండ్రి కొడుకుల మధ్య గొడవ జరగగా పెద్దకొడుకు లచ్చయ్య కర్రను తీసుకొని తండ్రి పోచయ్య తలపైన మరియు శరీరం పైన విచక్షణారహితంగా కొట్టడం జరిగింది తీవ్ర రక్తస్రావంతో ఉన్న పోచయ్యను కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పోచయ్య మరణించడం జరిగింది. మృతుడి భార్య మల్లవ్వ ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు అయిన రెబ్బస్ లచ్చయ్య ను కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేసును విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితునికి జీవిత ఖైదు పాటు 6000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేస్ లో పీపీ గా మల్లికార్జున్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ఎస్.ఐ నరేష్, సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ ,కానిస్టేబుల్ ఎం కిరణ్ కుమార్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ లు నిందితునికి శిక్ష పడటం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. కాగా పై కేసులో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

## ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పిటిసి బొద్దుల

జూలపల్లి,(ప్రభాతవార్త):



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కంపెల్లి దుర్గమ్మ ఇటీవల మరణించగా వారి కుమారులు కంపెల్లి శ్రీనివాస్,నరేష్ లకు 2000/ రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అబ్బాపూర్ గ్రామ ప్రజలు మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండే వేంకటేశ్వర్లు,నల్లాల కనకరాజు,జెల్లా హరీష్,సంబోజి శంకరయ్య,అమురాజి స్వామి,గొడిశెల నర్సయ్య,సంబోజీ శంకరయ్య,సీపెల్లి అంజయ్య,గడమల్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య పరీక్షలు

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని నిజా మాబాద్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆర్‌బిఎస్‌కె వైద్యుల ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు బుధవారం నిర్వహిం చారు. అనంతరం అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కనకమ్మ, అంగన్వాడీ టీచర్లు బూరుగుపల్లి విజయలక్ష్మి, సింగం, శ్యామల, ఆయాలు పాల్గొన్నారు.

## విదార్థుల హాజరు శాతం పెంచడానికి వినూత్న కార్యక్రమం

కథలాపూర్ (ఏప్రిల్ 9 ప్రభాతవార్త)



బుధవారం బొమ్మెన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచడం కోసం మార్చి నెలలో పాఠశాలకు వంద శాతం హాజరు అయిన 32 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అంబటి రవి బహుమతులు అందించి అభినందించారు ప్రధానోపాధ్యాయులు అంబటి రవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ను ఈ విద్యా సంవత్సరం జూన్ 2024 నుండి ప్రారంభించి ప్రతి నెల వంద శాతం హాజరైన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నాము. దీని వల్ల విద్యార్థుల హాజరు శాతం బాగా పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, సాయిరెడ్డి, శివకృష్ణ, ప్రశాంత్, శిరీష, శ్రావణి, వర్ణ, రాజేశ్వరి లు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కథలాపూర్ (ఏప్రిల్ 9 ప్రభాతవార్త)



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ తీరిశి పార్టీ కార్యాలయంలో పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఇంచార్జ్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా వీతీది మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ తీరిశి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు క్రియాశీల సభ్యులు ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన విషయాల్నింటిని క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, పిడుగు ఆనంద్ రెడ్డి, నరెడ్ల రవి, దయ్యా లక్షి ్మ నర్సయ్య, జిల్లా సత్యం, అల్లకొండ నవీన్, పాలేపు, రాజేష్, నరేష్, గంగామల్లయ్య, శ్రీధర్, శివ, వినయ్, నరేందర్, మహేష్, సంతారం, సాయిరెడ్డి, వినయ్, రాజేష్, రాజరెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేవెల్లి లో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని రేవెల్లి గ్రామంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " పాదయాత్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇప్పుడు రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహిస్తున్నరన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతన్నలు

రామడుగు ప్రభాతవార్త,



ఎస్సారెస్పీ కాల్వ కింద పంటలు సాగు చేస్తున్న రైతన్నలు తమకు పంట చేతికొచ్చే సమయంలో నీటి విడుదల చేయాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యమును కోరారు నేపథ్యంలో ఎమ్మెల్యే ఎస్సారెస్పీ ఉన్నతాధికారులతో మాట్లాడి రైతన్నల కు మూడు రోజులు నీటి విడుదల చేసేందుకు ఆదేశాలను జారీ చేశారు ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతను ఆదుకునేందుకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని అన్నారు రైతులు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా విన్నవించవచ్చని తెలిపారు

## సిషన్ 5 క్రికెట్ టోర్నమెంట్ విజేత ఠాగూర్ కింగ్స్

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర లో నిర్వహించిన గంగాధర ప్రీమియర్ లీగ్ సిసన్ 5 గత 15 రోజుల పాటు జరిగిన టోర్నమెంట్ లో 10 జట్లు పాల్గొన్నాయి. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో స్నేగ్ధన్ సూపర్ కింగ్స్, ఠాగూర్ కింగ్స్ మధ్య జరిగిన పోటీ హోరా హోరా జరిగింది. ప్రథమ బహుమతి ఠాగూర్ కింగ్స్ 20000 రూపాయలు. రెండోవ బహుమతి 10000 స్నేగాధన్ సూపర్ కింగ్స్ కి బహుమతి లు ప్రదానం చేసిన సామాజిక వేత్త తుడి లచ్చన్న . ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రభాకర్, ఆధిపల్లి అంజయ్య ఒడ్నాల రామ్ రెడ్డి, ఉప్పు ప్రశాంత్ మహేష్, ప్రదీప్, టోర్నమెంట్ ఆర్గనైజషన్ మోతె శ్రీహరి రెడ్డి. బాచి, హరీష్, కిరణ్, గంట విజయ్, కట్ల శ్రీనివాస్ గుర్రం మనోజ్, పాల్గొన్నారు.

## రైతన్నను రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కొనరావుపేట, నిజామాబాద్‌లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

కొనరావుపేట, ప్రభాతవార్త.



రైతన్నను రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, చివరి గింజ వరకు రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొనరావుపేట మండల కేంద్రంతోపాటు, నిజామాబాద్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారని అన్నారు. రైతులకు ఏక కాలంలో 21వేల కోట్ల మేర రుణ మాఫీ చేశారని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్‌కు అదనంగా రూ.500 ఇస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహకులు చూడాలని, సరిపడా టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని ఆదేవించారు. వేసవి నేపథ్యంలో ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ఏదైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. బోరు బావులు ఏవైనా చెడిపోయి ఉంటే వాటిని సత్వరం బాగు చేయించాలని పేర్కొన్నారు.

# కోరుట్ల వార్త



## కుల సంక్షేమ సంఘ భవన ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో డక్కలి కుల సంక్షేమ సంఘ భవనాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభిజ్ఞత కోసం పాటుపడే ప్రభుత్వమన్నారు. ప్రతి కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తూ అసంపూర్తిగా ఉన్న భవనాలను నిధుల మంజూరు ద్వారా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, ఎంబెరి నాగభూషణం, ఆడేపు మధు, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళి, పేట భాస్కర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, దక్కలి కుల సంఘ నాయకులు రాజమొగిళి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇంచార్జ్ ఏపీఎంగా రత్నాకర్

భీమారం ప్రభాతవార్త



భీమారం నూతన మండల ఏపీయం గా రత్నాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమైక్య అధ్యక్షురాలుగా మండల కేంద్రానికి చెందిన సరోజన నియమితు లయ్యారు. నూతనం గా ఎంపికైన ఇరువురుని ఘనంగా సన్మానించారు.

## విద్యుత్ సిబ్బంది ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యుత్ శాఖ డీ.ఈ.గంగారాం.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ ప్రమాదాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, లైన్ లలో పనిచేస్తున్నపుడు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని తమ ప్రాణాలను రక్షించుకోవాలని విద్యుత్ శాఖ మెట్ పల్లి డీఈ గంగారాం అన్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నూతనంగా ఆవిష్కరించిన లైన్ క్లియరెన్స్ యాప్ పై డివిజన్ స్థాయి అవగాహనా సదస్సును బుధవారం పట్టణంలో నిర్వహించి, సిబ్బందికి ఎల్సీడీ ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది గతంలో ఒక ఫీడర్ పై పని చేయాలంటే సంబంధిత సబ్ స్టేషన్ ఆపరేటర్ ను ఫోన్ లో సంప్రదించి క్షేత్ర స్థాయి సిబ్బంది లైన్ క్లియరెన్స్ తీసుకునేవారు. కొన్ని సందర్భాల్లో ఒక ఫీడర్ కు బదులు మరో ఫీడర్ బందు చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి సిబ్బంది ప్రాణాలు కోల్పో యారని గుర్తుచేశారు. వీటన్నిటినీ అధిగమిం చడానికి ఎల్సీ యాప్ ద్వారా సంబంధిత సిబ్బంది రిక్వెస్ట్ పెడితే ఆ ఫీడర్ పై చేయబోయే పని ఏమిటి, ఎంత సమయం విద్యుత్ బందు చేయాలి, ఆ ప్రదేశం ఫొటో అప్ లోడ్ చేస్తే, ఆ ఫీడర్ మొదలయ్యే సబ్ స్టేషన్ ఆపరేటర్ బ్రేకర్ ట్రిప్ చేసి, ఐసోలేటర్ తెరిచిన ఫొటో అప్ లోడ్ చేస్తే పనికి ఉపక్రమించాలన్నారు. లైన్ క్లియరెన్స్ గంట కంటే ఎక్కువ సమయం కోరితే ఏఈ అనుమతి తీసుకోవాలని, ఈ యాప్ సమర్థ నిర్వహణకు అన్ని సబ్స్టేషన్ లకు ఆండ్రాయిడ్ ఫోన్ లు సరఫరా చేస్తామని డీఈ గంగారాం తెలిపారు. చీటికి మాటికి, ఎవరు పడితే వారు ఫీడర్ లు బందు చేయరాదని, పని ప్రదేశంలో ప్రమాదాలను సున్నా స్థాయికి తీసుకు రావడమే విద్యుత్ సంస్థ లక్ష్యమని డీఈ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ లు మనోహర్, హరీష్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# యువత దేశ సేవలో ముందుండాలి

## కమాండింగ్ అధికారి జయంత

జగిత్యాల టౌన్ ప్రభ వార్త:

స్థానిక శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలను 9వ బెటాలియన్ కమాంటింగ్ అధికారి జయంత బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ పి రాజు అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు మొదట ఎన్సిసి కార్డులు గౌరవ వందనం సమర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో కల్నల్ల్ జయంత మాట్లాడుతూ యువతకు భద్రత బలగాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు సాహసం ధైర్యం కల యువతకు త్రివిధ దళాల్లో అలాగే పారా మిలిటరీ దళాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు యువత శారీరక సామర్థ్యాన్ని పెంచుకొని మానసిక సామర్థ్యాన్ని పెంచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు కళాశాల ప్రిన్సిపల్ అశోక్ మాట్లాడుతూ కళాశాల లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలోఎక్కువగా చేరి వాటిని ఉపయోగించుకోవాలని ఎన్సిసి క్యాడెట్లు ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు ఈ సందర్భంగా అధ్యాపకులు ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది లెఫ్టినెంట్ కల్నల్ జయంత ను ఘనంగా



శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ ఈ రాజు సుబేదార్ సూర్యప్రసాద్ జి సి ఐ అధ్యాపకులు అంకం గోవర్ధన్ గ్రంథపాలకుడు కే సురేందర్ అధ్యాపకు రాళ్ల దివ్యరాణి స్వప్న రజిత గణపతి సత్తయ్య ప్రమోద్ ఎన్సిసి కార్డేట్లు సురేష్ రాకేష్ ప్రశాంత్ స్రవంతిపాల్గొన్నారు

# శీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా కుంకుమ అర్చనలు

## రథోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీరామచంద్రస్వామి దేవాలయం

బీర్ పూర్ ప్రభతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కోల్వాయి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవరోజు అంగరంగ వైభవంగా మహిళా మణుల చేత లక్షీ ్మ కుంకుమఅర్చనలు కార్య క్రమాన్ని వేదమూర్తులైన బ్రాహ్మణుల చేత అంగరంగ వైభవంగా పూజని నిర్వహించినట్టు ఆలయ ప్రధాన అర్చకులు లవకుమారాచార్యులు ,తెలియజేశారు. బ్రహ్మోత్సవాల భాగంగా ఆలయంలో స్వామివారిన దర్శించుకోవడానికి జన సందోహం తరలివస్తున్నట్టు తెలిపారు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజు భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు అలాగే రేపు గురువారం ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం 5గంటలకు స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. రథోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఈరోజు బ్రహ్మోత్సవాల ప్రధాన ఘట్టమైన స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహిం చడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు దేవాలయ కమిటీ చైర్మన్



బేర అశోక్ , మరియు వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు తెలియజేశారు. రథోత్సవ వేడుకకు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తండోపతండాలుగా తరలివస్తారని భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలియజేశారు.

# బీర్ పూర్ ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం

బీర్ పూర్ ప్రభత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పి.ఎం.శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జపాక సుదర్శన్ ఎల్.ఎఫ్. ఎల్ హెచ్.ఎం ఆధ్వర్యంలో బుధవారం రోజున పీఎం శ్రీ పథకంలో భాగంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం ను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకు దేశభక్తి, జాతీయ సమైక్యతను పెంపొందించడం కొరకు వివిధ రకాల కృత్యాలను విద్యార్థులచే నిర్వహించడం జరిగిందని,పీఎం శ్రీ లో భాగంగా పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రం ,హర్యానా రాష్ట్రం మధ్య భాషలు,ఆచార సాంప్రదాయాలు, పండుగలు,నాట్యం, వేష ధారణ, ఆహారం ,పంటలు, నదులు, క్రీడలు, సాంఘిక,రాజకీయ, ఆర్థిక, వ్యవహా రాలను మరియు రాష్ట్రాల చిహ్నాలు, రాష్ట్రల ఆవిర్భావ దినోత్సవం, చారిత్రాత్మకంగా మరియు ప్రస్తుత అంశాలను "లో కాస్ట్ నొ కాస్ట్" తో కూడిన వట్టలచే తయారుచేసి చిత్రాలతో మరియు విద్యార్థులకు చార్ట్ ద్వారా సృజనా త్మకతతో కూడిన క్యాప్ లను తయారు చేసి ప్రదర్శన కృత్యంతో విద్యార్థులకు అవగాహన చేశామన్నారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సిరిపురం నాగభూషణం పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మరొకవైపు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత కలలు,సృజనాత్మకను పెంపొం దించడంలో మరియు జాతీయ సమైక్యత భావాలను పెంపొందించడంలో కృషి చేస్తున్నారు అని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్య క్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు మరియు చిత్రల ేఖనంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత ,మండల విద్యాధికారి సిరిపురం నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు ఎం .రమాదేవి ,బోగ నాగరాణి ,బి .స్వరూప, బి. లలిత మోనిక ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగారాంను పరామర్శించిన దళిత నాయకులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల రూరల్ జాబితాపూర్ గ్రామంలో మాజీ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు నక్క గంగారాం తండ్రి నక్క పోశయ్య (కామారెడ్డి)ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం దళిత బహుజన నేతలు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు పరామర్శించిన వారిలో నక్క విజయ్ కుమార్ మాజీ ఎంపీపీ ధర రమేష్ బాబు మాజీ సర్పంచులు నీలం లక్షీ ్మ నరసయ్య మోర పెల్లి సర్పంచ్ బొల్లె సత్తెమ్మ గంగారం జగిత్యాల కౌన్సిలర్ నక్క జీవన్ ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క సతీష్ దళిత నాయకులు బొల్లారం గిరిధర్ దీకొండ ప్రేమ్ నాథ్ హరిహర హాస్పిటల్ ఎండి నక్క రమేష్ తదితరులు ఉన్నారు

# పాఠశాల అభివృద్ధికి విరాళం

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :

మండలంలోని వర్షకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండల్ తొర్లికొండ గ్రామానికి చెందిన అక్క వత్రి సంతోష్ కుమారుడు జోయాన్ హర్ష పుట్టినరోజు సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కోసం రూ. పదివేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ కు బుధవారం అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఈ నగదును వినియోగించాలని ఆయన కోరారు. కాగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకునికి పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:

పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీపతి శంకరయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# జగిత్యాల వార్త

# కేజీబీవీ ఉపాధ్యాయుల స్పాట్ వాల్యుయేషన్ బకాయిలు చెల్లించాలి

## -పిఆర్‌టియు టి.ఎస్ జిల్లాశాఖ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గత సంవత్సరం జగిత్యాల జిల్లాలో ఎస్ఎస్సి జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన కేజీబీవీ ఉపాధ్యాయుల బకాయి లను వెంటనే చెల్లించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాముకి ప్రాతి నిధ్యం చేసిన పిఆర్‌టియు టి.ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్ నాథ్ రెడ్డి.కార్యక్రమంలో పాల్గొన్న డెప్యూటీ క్యాంప్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని రవీంద్ర ప్లే స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా యూకేజీ పూర్తిచేసుకుని ఫస్ట్ క్లాస్ లోకి అడుగుడుతున్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎంఈఓ భీమయ్య మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అన్నది డిగ్రీ పూర్తి అయిన వారికి మాత్రమే జరిగేది కానీ ప్రీ ప్రైమరీ లెవెల్ లో జరుపుకోవడం చాలా ఆనందదాయకమని మరియు మా పిల్లల కోసం గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా అమెరికా లో ప్రోగ్రాంలో పాల్గొన్నాను అని వారి స్వీయ అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ ఇంత చక్కగా చిన్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ చేయడం మర్చిపోలేని అనుభవమని మాట్లాడారు ఈ కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులందరికీ పట్టాలని ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు పాఠశాల డైరెక్టర్ బి శ్రీధర్ రావు మరియు పాఠశాల డైరెక్టర్స్ కే సుమన్ రావు, బి హరిచరణ్ రావు, కే కిషన్, జె రాజు, జె మోనిక లతోపాటు అధిక సంఖ్యలో పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సన్న బియ్యం పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బుధవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో మల్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపిరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పేద ప్రజల అభివృద్ధికై ప్రతి ఇంటికి సన్నబియ్యం అందించాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శంకర్, కోలకాని సత్యం, పాలకేంద్రం అధ్యక్షులు పోలు శ్రీను, మాజీ కో ఆప్షన్ సభ్యులు అంజయ్య, కంచర్ల వెంకటేశం, రాజు, జనపురం రాజు, స్వామి, మహేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

పోసానిపేట, భూషణ్ రావు పేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

హాజరైన అదనపు కలెక్టర్ బి ఎస్ లత

కథలాపూర్ ( ఏప్రిల్ 9 ప్రభాతవార్త):




రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని సరైన మద్దతు ధరకు విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం పోసానిపేట, భూషణ్ రావు పేట లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ,అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం సిరికొండ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షక పాదయాత్రలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్, అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.

**రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి**

ఏఐసీసీ,పిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ప్రారంభమయ్యాని అన్నారు..మన దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేసి బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని ఈ రెండు చారిత్రాత్మక బిల్లులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లోకబాపురెడ్డి కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పూన్ర నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, చెదలు సత్యనారాయణ .వెలిచాల సత్యనారాయణ .గంగాధర్. ఎం జి రెడ్డి ,కల్లెడ గంగాధర్ ఆంజనేయులు. శేఖర్ రెడ్డి. కల్లెడ శంకర్. ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు

# పేదల సంతోషం కోసమే సన్నబియ్యం పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకంతో పేదల కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని,పేదల ఆకలి తీర్చడానికే సన్నబియ్యం పంపిణీ చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మండలంలోని వెల్లుల్ల అనుబంధ రామచంద్రంపేట గ్రామంలోని రేషన్ దుకాణంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నమని అన్నారు. అలాగే అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయలేదని,ఈరోజు దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల



వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.పేద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ నిరక్ష్యం వహించరాదని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పీటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి,మెట్ పల్లి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్,గూడూరి తిరుపతి, సంజీవరెడ్డి,రాజరెడ్డి,వంశీ ,రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వీర హనుమాన్ విజయయాత్ర

**భారీగా తరలివచ్చిన హనుమాన్ భక్తులు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా విశ్వహిందూ పరిషత్,భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం వైభవంగా వీర హనుమాన్ విజయయాత్ర హనుమాన్ భక్తుల భజనల మధ్య నిర్వహించారు.హనుమాన్ శోభయత్ర కార్యక్రమాన్ని కొరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించగా..బిజెపి రాష్ట్ర నాయకులు సురభి నవీన్ కుమార్ శోభయాత్ర లో పాల్గొన్నారు.విజయయాత్ర కార్యక్రమాన్ని పట్టణంలోని కాశీభాగ్ హనుమాన్ ఆలయం వద్ద ప్రారంభించి..చావిడి ప్రాంతం మీదుగా పాత బస్టాండ్ నుండి పట్టణ శివారులో గల అయ్యప్ప ఆలయం వరకు హనుమాన్ భక్తుల బైక్ ర్యాలీ,ఆర్య వైశ్య సంఘం మహిళల కోలాటాల మధ్య యాత్ర నిర్వహించారు. హిందూ ప్రజలను జాగృతం చేయడంలో భాగంగా



విజయయాత్ర చేపట్టడం జరిగిందని భజరంగ్ దళ్ సభ్యులు పేర్కొన్నారు. ఇట్టి ర్యాలీలో మెటుపల్లి పరిసర ప్రాంతాల హనుమాన్ దీక్షా స్వాములు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శోభయత్ర విజయవంతం చేశారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్పల్లి కోర్టు నందు బార్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన కంతి మోహన్ రెడ్డి అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పసునూరి శ్రీనివాస్ లను బుధవారం పిప్పర శేఖర్ ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించారు.అలాగే ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ ను మేరు సంఘం డివిజన్ అధ్యక్షుడు కోడిగంటి లింబాద్రి, పట్టణ అధ్యక్షుడు రామగిరి సత్యం తదితరులు సన్మానించారు.ఈకార్యక్రమంలో చింతకుంట శంకర్, బొడ్డు సుధాకర్, సజ్జనారపు కృష్ణానంద్, గంట ప్రవీణ్ రావు, గుండు ప్రభాకర్, నరసింహ చారి, తోమిటి నారాయణ, గన్నారపు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పి.ఆర్.టి.యు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో పి.ఆర్.టి యు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవా వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్ర సంఘ సూచనల మేరకు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాదె నర్సింగరావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఘనంగా పి ఆర్ టి యు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాదే నర్సింగరావు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణలోని ఉపాధ్యాయులను ఏకతాటిపై తీసుకువస్తూ ఉపాధ్యాయుల్లో కాన్ని ప్రత్యేక తెలంగాణ ఉద్యమం భాగస్వాములుగా చేస్తూ 2011 ఏప్రిల్ 9న ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు హర్షవర్ధన్ రెడ్డి సారథ్యంలో.ప్రభుత్వాలు ఏవి ఉన్నా ఉపాధ్యాయుల శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ధ్యేయంగా, ఉపాధ్యాయ హక్కులను పరిరక్షిస్తూ, అనునిత్యం ముందుకు సాగుతూ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ఉపాధ్యాయ, అధ్యాపకుల మన్ననలను పొందుతూ, సంఘం అంటే ఈ విధంగా ఉండాలి అనే విధంగా అందరి చేత మన్ననలను పొందుతూ, నానాటికి బలోపేతం అవుతున్నటువంటి పి ఆర్ టి యు తెలంగాణ రానున్న రోజుల్లో హర్షవర్ధన్ రెడ్డి సారథ్యంలో మరిన్ని సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతుందని ఉపాధ్యాయ, అధ్యాపకులు అందరూ నిబద్ధత కలిగిన నిస్వార్థ ఏ రకమైన ప్రలోభాలకు గురికాని సంఘంలో కలిసి పనిచేయుటకు ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.ఎం.టి.యు. మర్రి మహేష్, స్టేట్ మీడియా కన్వీనర్, ఎం స్వర్ణలత, జగిత్యాల టౌన్ వింగ్ సెక్రటరీ ఇల్లెందుల ప్రభాకర్, ఆకుతోట నరేష్, ఆకు రాజేందర్, ఉజ్వల జో ష్లే, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీ

**మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీని ఇబ్రహీం పట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయ కులు బుధవారం నిర్వహించారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలవేసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, తెలంగాణ బీసీ ఉద్యమ యువ నాయకుడు దేశెట్టి జీవన్, తేలు రమేష్, దుద్దుల లింగన్న, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ కీమ్యానాయక్ అన్నారు. బుధవారం పెద్దూరు మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం కోసం మహిళా సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో గతంలో ఫ్యాక్స్ ద్వారా కొనుగోలు చేసిన కేంద్రాలను మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నామన్నారు. ఉపాధి అవకాశం కోసం మహిళా సంఘాల ద్వారా 7 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం



జరుగుతుందన్నారు. . కేంద్రాలలో టార్పాలిన్ , వెయిటింగ్ మెషిన్, అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతులకు టోకెన్లు మంజూరు చేసి టోకెన్ వారీగా కొనుగోలను చేసుకోవాలన్నారు. రోజువారీ రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మహిళలకు ఉపాధి లక్ష ్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లాలోని కొనుగోలు కేంద్రాలన్నింటిని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ స్వరూప, రెవిన్యూ డివిజనల్ అధికారి రాదాభాయ్ , జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం , మునిసిపల్ కమీషనర్ సమ్మయ్య , మెప్మా రాజన్న సిరిసిల్ల అడ్మినిస్ట్రేటివ్ అధికారి మీర్జా ఫసహత్ అలీ బేగ్ , చెన్నమనేని కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలినీ సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు. పెరిగిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని నిరసిస్తూ బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్లో కుడాయిల్ ధరలు తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చమరు ధరలను తగ్గించకుండ పెంచి పేదలపై పెనుబారం మోపిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానిగా 11 సంవత్సరాలు గడిచిపోయిందని 11 సంవత్సరాల లో పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై అనేక రకాలుగా పెనుబారాలు మోపడానికి అనేకసార్లు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచారు. పేదల జీవన ప్రమాణాలను దెబ్బతీసి విధంగా మోడీ పాలన కొనసాగుతుందని పెట్టుబడిదారులకు బహుళ జాతి సంస్థలకు లాభం చేకూర్చే విధంగా మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. తక్షణమే



వంట గ్యాస్ ధరను తగ్గించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించక తప్పదని హెచ్చరించారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వము దేశంలోని సహజ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కూడా తన వారికి అయినా ఆధానే అంబానీలకు అప్పనంగా కట్టబెట్టింది అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పంతం రవి జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్ కడారి రాములు అజ్జ వేణు లక్ష ్మను రామస్వామి మంత్రి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి!

భీరావుపేట,ప్రభాత వార్త //

_నుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ పిలుపునిచ్చారు. బుధవారము గంభీరావుపేట మండలం గజ సింగవరం, గోరంటాల, సముద్ర లింగాపూర్, ముస్తాఫ్ నగర్, గంభీరావుపేట, ముచ్చర్ల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా ప్రారంభించారు. ప్రతి ఒక్క తాను పండించిన ధాన్యాన్ని ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. దళారులను నమ్మి రైతులు మోసం పోవద్దని సూచించారు కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో అనుముల రాజేందర్, వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఐకెపి ఏపీఎం సుదర్శన్, జిల్లా



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సీసీలు అనిత, సురేందర్ నాయకులు ఆనందం, పిట్ల వెంకటి, పంతం సురేష్, కాపరవేణి బాలయ్య, సత్యం, సిప పావని, లతోపాటు పలు గ్రామాల మహిళా సంఘ అధ్యక్షులు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మండలములోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే, కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. మండల కేంద్రములో దాదాపు 50 లక్షల నిధులతో ఏర్పాటు చేసే సిసి రోడ్ల పనులు ప్రారంభించారు. అంతే కాకుండా మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ఉన్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులు అందించారు. మండల కేంద్రములోని బస్టాండ్ మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ప్రారంభించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమం లో పాల్గొని సపాయి కార్మికురాలు మల్లమారి భార్గవి ఇంట్లో ఏర్పాటు చేసిన భోజనాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ తో పాటు అధికారులు ఆరగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకం పేద ప్రజల క్షేమము కోసమేనని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలు మూడు పూటలా పుష్టి కరమైన భోజనం చేయడానికే సన్న బియ్యం పథకం ప్రారంభించామన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదని సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చిన నేరుగా విన్నవించుకోవడానికి నియోజక వర్గములో ఒక గొప్ప కార్యక్రమం త్వరలో ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమములో తహసీల్దార్ ఫారూక్, ఎంపిడివో శశికళ, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రసాద్, పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి లు రమణారెడ్డి, ఐలయ్య నాయకులు సత్యం, ఆనందరెడ్డి, సంజీవ్, విజయ్, రవీందర్, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

# మానేరు వాగులో చెక్ డ్యాం పునర్నిర్మించాలి

## జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల మానేరు వాగులో దెబ్బతిన్న చెక్ డ్యాంను పునర్నిర్మించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణ సమీపంలోని మానేరు వాగులో సాయిబాబా ఆలయం సమీపంలో దెబ్బతిన్న చెక్ డ్యాంను కలెక్టర్, ఈఎన్ సీ శంకర్ తో కలిసి బుధవారం పరిశీలించారు. వెంటనే పునర్నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. మానేరు బ్రిడ్జి నుంచి సాయి బాబా ఆలయం వరకు మూడు కిలోమీటర్ల పొడవు కరకట్ట పునర్నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఈ.లు అమరేందర్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త //



మండలంలోని బాబాయిచెరువు తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ తో కలసి బుధవారం రోజు లబ్ధిదారులు మాలోత్ సువర్ణ కు 25500 రూపాయల చెక్కును అందించారు కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్, భూక్య మదన్,జోగుల కాంతయ్య, భూక్య గజన్, భూక్య సంతోష్ నాయక్, మాదుగుల మల్లేశం, బానోత్ రాజు,అజ్మీరా రాజు నాయక్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు

# మహిళ సంఘాలకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

వీర్నపల్లి ప్రభాత వార్త//



మమత గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కంచర్ల గ్రామంలో బుధవారం రోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్బానవేణి నరేష్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్బంగా ఏ ఎం సి డైరెక్టర్ నరేష్ ను శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో మమత గ్రామైక్య సంఘం అధ్యక్షులు బోదాసు విజయ,కార్యదర్శి మాచర్ల మంజుల, కోశాధికారి అబ్బాణవేణి స్వప్న, సభ్యులు బొమ్మెన లక్ష్మి ్మ,పిట్టల రజిత, సికోటి నాగవ్వ, అబ్బనవేణి లావణ్య, వరలక్ష్మి ్మ,ఏ పి ఎం నర్సయ్య,సిసి రాధ,వి ఓ ఏ మండల జయశీల, మాచర్ల హరీష్ రైతులు మహిళలు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభం

వీర్నపల్లి ప్రభాతవార్త //

మండలంలోని బాబాయి చెరువు తండా గ్రామంలో బుధవారం రోజు గిరిజన మహిళల బంజారా గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్,ఏ ఎం సి డైరెక్టర్ భూక్య మదన్ లాల్ నాయక్ సెస్ డైరెక్టర్ మాదుగుల మల్లేశం లతో కలసి సంఘం అధ్యక్షురాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు మండల యువత్ అధ్యక్షులు బొంగు తిరుపతి,ఏ ఎం సి డైరెక్టర్ పని నర్సింగం, జోగుల మంజుల కాంతయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్, గజన్, అజ్మీరా రాజు, రాజు, రాజేష్ రైతులు ఉన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బాల్య స్నేహితులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని పాఠశాలలో కల్లేపల్లి మురళి బాల్య మిత్రులతో కలిసి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేశాడు. తన తోటి స్నేహితులు వివిధ వృత్తుల్లో స్థిరపడి ఉండగా చిన్ననాటి



స్నేహితుడైన కల్లేపల్లి మురళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో మురళి భార్య సైతం మృతి చెందడంతో ఆ కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు తమకు తోచిన విధంగా డబ్బులను జమ చేసి దాదాపు రూ. 18,500 కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా చిన్ననాటి మిత్రుడు పిల్లలకు తామంతా అండగా ఉన్నామని, కష్ట కాలంలో ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ఆ పిల్లలకు మార్గదర్శకం చూపే విధంగా ఆలోచనలు చేస్తూ అండగా ఉంటున్నారు. చిన్ననాటి మిత్రుడికి మేమంతా అండగా ఉన్నామంటూ చేయూతని అందించడం గొప్పతనమని స్థానికులు కొనియాడారు.

## ఈ నెల 11న కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ



ముబారక్ పథకం క్రింద వచ్చిన 233 చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా తేది 11.04.2025 రోజున ఉదయం 10 గంటలకు హుజురాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేయబడునని జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు అందరూ సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు సరికాదు

### -- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలపై పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలకు ఆర్థిక నష్టాన్ని భర్తీ చేస్తున్నారని జనతాదళ్ (సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా వ్యతిరేకించారు. బుధవారం జమ్మికుంట పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తొమ్మిది సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల పైన ఆర్థిక భారం మోపడం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. దేశంలోని బడా పారిశ్రామికవేత్తలకు బిజెపి ప్రభుత్వం కొమ్ము కాస్తుందని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.

## స్వర్గీయ మాజీ మంత్రి కి నివాళి

**వీణవంక, ప్రభాత వార్త:**




వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామస్తులు స్వర్గీయ మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి 13వ వర్ధంతిని బుధవారం ఆయన స్వగ్రామంలో గ్రామస్థులు నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరి ఓటర్లను మోసం చేసినావు

**ఎవరికి చెప్పకుండా కాంగ్రెస్ కండువా కప్పుకున్నావు**

**దమ్ముంటే మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్ ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం రా..?**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
నీ అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి ఓటర్లను మోసం చేసిన వ్యక్తిఎమ్మెల్యే సంజయ్ కుమార్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పేర్కొన్నారుజగిత్యాల నియోజకవర్గం కార్యాలయం "కమల నిలయం" లో బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ.జీవన్ రెడ్డి టీడీపీ నుంచి మంత్రి పదవికి ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.నేను నా చైర్మన్ పదవికి అధికార టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష బిజెపి పార్టీలో గౌరవప్రదంగా చేరాను.

మరి మీరు ఏం చేశారు...?

దొంగ రాత్రి పోయి కాంగ్రెస్ పార్టీలో చేరారు...?

2018లో లక్ష ఓట్లు వచ్చాయి అన్ని గర్వంగా చెప్పుకున్నారు కదా, 2023 లో 40వేల ఓట్లు ఎందుకు తగ్గాయి...?

కోట్లు ఖర్చు పెడితే 8!! ఓట్ల తేడాతో గెలిచారు.. మరి అప్పటికీ ఇప్పటికీ ఓట్ల శాతం ఎందుకు తగ్గింది.నడుమంత్రాపు సిరి వస్త ఎగిరి పడుతారంటారు.. నువ్వు అనుభవిస్తున్న రాజకీయ జీవితం పదవి ప్రజల భిక్ష, నిన్ను నమ్మిన కార్యకర్తల కష్టం. మిమ్ముల్ని గెలిపించిన నాయకులు జైలులో ఉన్న వాళ్ళను మర్చిపోయి దొంగరాత్రి దొంగలెక్క పోయి బిల్లుల కోసం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీతులు మాట్లాడడం హాస్యాస్పదం.నిన్ను నమ్మిన వారి ఆత్మ గౌరవాన్ని పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టావుసంజయ్ కుమార్ ది తెరిచినా పుస్తకం కాదు రాక్షస పాలన.జగిత్యాల లో కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మీతోనే సాధ్యం. 2017లో భూమి పూజ చేసిన డబుల్ ఇల్లు ఎందుకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పూర్తికాలేదు దానికి మీ బంధువులే కదా కాంట్రాక్టర్లు...?

4 వేల నుండి 43 వేల ఓట్లు మా కార్యకర్తల కష్టం మరియు పార్టీ సపోర్ట్ ప్రజలు దీవించి ఇచ్చిన గౌరవప్రదమైన తీర్పు అది.స్థానం గురించి మాట్లాడుతున్నారు కదా...?

ప్రజలు నీపై ఉన్న అభిప్రాయం ఇటీవల జరిగిన సర్వేలో మిమ్ముల్ని 108వ స్థానంలో ఉంచారు అది గుర్తుపెట్టుకుని మాట్లాడండి.దమ్ముంటే మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి...?

తేలిళీ లేదా కాంగ్రెస్ నుండి ఏ పార్టీ నుండి టికెట్ తెచ్చుకుంటావో తెచ్చుకో నేను బిజెపి తరపున నిలుచుంటా పోటీ చేస్తా ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం రా... అన్ని ఇటీవల కొన్ని మీడియా పత్రికల్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారు స్థాయి గురించి మాట్లాడినందుకు గాను డాక్టర్ భోగ శ్రావణి గారు ఎమ్మెల్యే గారి మాటలకు చురకలు అంటించారు.ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాం జగిత్యాల ప్రజలు ఎమ్మెల్యేకి రాబోయే కాలంలో తగిన బుద్ధి చెబుతారు.




## గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

### బిజెపి నాయకులు సత్త

**చందుర్తి ఏప్రిల్ 9 ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బిజెపి పార్టీ వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య అన్నారు, చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సహకారంతో



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద (విలినిబిళీ ) నిధులు రూపాయలు 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి బుధవారం మార్త సత్తయ్య భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున కృషి చేస్తుందన్నారు, నిధుల మంజూరుకు కృషి చేసిన వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ చందుర్తి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్, నాయకులు మ్యాకల జలందర్, రాకేష్,పెరుక గంగరాజు, కూసుంబ లింగారావు, పకిడే శ్రీకాంత్, బద్దం తిరుమల్ రెడ్డి, పడమటి మల్లేశం, కూసుంబ కిష్టస్వామి, రాజు, గుంటి గంగాధర్. ఆసినిపర్తి సుధాకర్ జవ్వాజి రామస్వామి. ఫకీడే మల్లేశం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే

**చందుర్తి,ఏప్రిల్09: ప్రభాతవార్త**
ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని సనుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ అన్నారు. సనుగుల



పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందించి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు మద్రిపల్లి సౌజన్య, ఆరపల్లి సునీత, లకావత్ రవి, విశ్వనాథ చారి లకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు, పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ,న్యాతరి నాగమణి, చింతల హరిప్రియా, నవ్య, మాదవి, రేగొండ సత్యనారాయణ, ఎడ్ల కిషన్, సురేష్, శ్రీలత, రజిత,రమేష్,ఉమ, సురేష్ పాల్గొన్నారు.

## కూతురే కొడుకై తండ్రికి అంత్యక్రియలు

**గొల్లపల్లి ప్రభాతవార్త :**
కూతురే కొడుకై తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన బుధవారం గొల్లపల్లి మండలంలోని భీమ్ రాజు పల్లి లో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సింగారపు బక్కయ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నెల రోజుల క్రితం పాత గూడూరు లోని కుమార్తె రజిత ఇంటి కి వెళ్లాడు అక్కడే ఉండి చికిత్స పొందుతుండగా మంగళవారం రాత్రి ఆకస్మాత్తుగా మృతిచెందాడు. మృతదేహాన్ని



స్వగ్రామానికి తీసుకురాగా స ం వ త ా ం ు ల ు లేకపోవడంతో..ఒక్కగానొక్క కుమార్తె రజిత తండ్రికి అ ం త ్ య క ్ ర ి య ు ల ు నిర్వహించింది. ఈ దృశ్యం గ్రామస్థుల హృదయాలను కలచి వేసింది

# అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

ఆంగ్ల భాషకు విశిష్టత ఉన్నదని, ప్రపంచంలో అత్యధిక జనాబా ఆంగ్ల భాషలో మాట్లాడుతారని, ఆంగ్ల భాష ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో విద్యార్థి జాతీయ స్థాయి యునిఫైడ్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ఆల్ ఇండియా 3 వ ర్యాంకు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. ఆంగ్ల భాష ద్వారా ఖ్యాతి పొందడమే కాకుండా ఉద్యోగ సాధన కూడా సులభతరం చేయగలుగుతామని,ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకోవడం ద్వారా ఉత్తమంగా సమాజంలో ఉంటారని తెలిపారు.పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిపుణలైన ఉపాధ్యాయులచే విద్యనందిస్తు రోజు వారి,వారాంతపు పరీక్షల ద్వారా వారి నైపుణ్యాన్ని పరిక్షి ంచడమే కాకుండా వారు ధారాళంగా మాట్లాడేందుకు ప్రోత్సాహం ఇస్తున్నామని చెప్పారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి కావాల్సిన చేయూతను అందజేస్తున్నామని



తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో హైదారాబాదికి చెందిన ప్రముఖ పోటీల సంస్థల అయిన యునిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందిన ఎం. శీవేన్ రెడ్డి, 7వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించడంతో పాటు రూ॥ 10,000 నగదు బహుమతిని గెల్చుకోవడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ విజేతకు ప్రశంసా పత్రం బహుకరించారు.అపూర్వ విజయం సాధించిన విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందిస్తు భవిష్యత్లో మరిన్ని ఆదర్శనీయమైన విజయాలకు నాంధి వలకాలని ఆకాంక్షి ంచారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి పంటకు సాగునీరు అందించాలని రైతుల ధర్నా

*శంకరపట్నం, ప్రభాతవార్త:*

వరి పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని కేశపట్నం తాడికల్ కరీంపేట్ అంబాలాపూర్ వివిధ గ్రామాలకు చెందిన రైతులు శంకరపట్నం మండల కేంద్రంలో కరీంనగర్ వరంగల్ రహదారిపై బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి పంట పొలాలు కోత దశలో ఉన్నాయని పంట పొలాలకు ఎస్సారెస్పీ నీరు చివరి ఆయకట్టు వరకు చివరి తడి నీరు అందించకపోతే రైతులు చేతికొచ్చిన పంటను నష్టం వాటిల్లుతుందని దీని దృష్టిలో పెట్టుకొని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకుని వెంటనే చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని కోరారు. జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయిన అని సమాచారం అందుకున్న ఏ ఎస్ ఐ సుధాకర్ పోలీసు సిబ్బందితో ఘటన స్థలాన్ని చేరుకొని ఆందోళన విరమింప చేశారు.



# ఆప్టిట్యూడ్ టెస్ట్ లో పారమిత విద్యార్థుల ప్రతిభ

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ఎన్.ఐ.టి నాగపూర్ లో ఇటీవల నిర్వహించిన డెక్సర ఆక్సెస్ఖి 25 ఆప్టిట్యూడ్ టెస్ట్ లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు 7వ తరగతి సారాసర్ఫరాజ్, 8వ తరగతి లింగాల హర్షిత, 9వతరగతి కందుకూరి రిషిత అత్యుత్తమ ప్రతిభ కనబరచి రెండవ రౌండ్ కి అర్హత సాధించారు. నాగపూర్ ఎన్.ఐ.టి మార్చి 22, 23 తేదీలలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో పలు రాష్ట్రాల విద్యార్థులు నాలుగు విభాగాల క్రింద పాల్గొనగా 2వ విభాగంలో కందుకూరి రిషిత అద్భుత ప్రతిభ కనబరచి ఈ పోటీలో మొదటి స్థానంలో నిలిచి 8,000/ నగదు పురస్కారం అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విధ్యార్థులను పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా విద్యార్థులను, పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, టి. యస్వి. రమణ, ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు ఉపాధ్యాయులు అభినందించారు.



# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక సందర్శన

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని భగత్ నగర్ లో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయం హాజరు రిజిస్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాఖ పరిధిలోని వివిధ ప్రభుత్వ పథకాల అమలులో సిబ్బంది తీసుకుంటున్న చర్యలను గురించి ప్రశ్నించారు. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ పరిధిలోని చైల్డ్ హెల్ప్ లైన్, మిషన్ వాత్సల్య, మహిళా సాధికారత విభాగాలను సందర్శించి పలు రిజిస్టర్లను పరిశీలించారు. సెక్షన్ ఇన్చార్జీలు, విభాగాల బాధ్యులు ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని, పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీవో పర్వీన్ ఉన్నారు.



# రేషన్ కార్డుల విచారణ పూర్తి చేయాలి

## కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

రేషన్ డీలర్ షాపు వారిగా రేషన్ కార్డుల విచారణ ప్రక్రియను పూర్తి చేసి,ఆప్ లో ల వివరాలను నమోదు చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం రోజు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రేషన్ కార్డులు, ఇందిరమ్మ నివాస గృహాల అంశాల పై వార్డు ఆఫీసర్లతో సమీక్షా సమావేశం జరిగింది. కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సమక్షంలో సివిల్ సప్లై శాఖ అధికారులు ఇచ్చిన ఆప్ మరియు లబ్దిదారుల ఎంపిక విచారణ ప్రక్రియ, పరిగణలోకి తీస్కోవాల్సిన అంశాలు, ఆప్ లో పొందుపరిచే వివరాలు తదితర పారామీటర్స్ పై వార్డు ఆఫీసర్లు అవగాహన కల్పించారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పై కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ వార్డు ఆఫీసర్లకు సలహాలు సూచనలు చేస్తూ,దిశా నిర్ధేశం చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆప్ ల ఆధారంగా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ నివాస గృహాల విచారణ ప్రక్రియను వార్డు ఆఫీసర్లు చేపట్టాలన్నారు. రేపటి నుండి ఫీల్డ్ లెవల్ లో రేషన్ దుకాణాల ప్రకారం ఇచ్చిన జాబితా ప్రకారం పూర్తి స్థాయి విచారణ చేసి సరైన వివరాలను పొందు పరచాలన్నారు. రేషన్ కార్డుకు ప్రధానంగా సంవత్సర ఆదాయ దృవీకరణ ను పరిగణలోకి తీస్కోవాలని సూచించారు. నిబంధన ప్రకారం విచారణ చేసి వివరాలను ఆప్ ద్వారా అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఇందిరమ్మ నివాస గృహాలకు సంబంధించిన ఆప్ ఆదారంగానే విచారణ చేసి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.




# ఆ పంచాయతీల పురోగతి భేష్

## నాటి సర్పంచులు, అధికారులకు కంగ్రాట్స్పెండింగ్ బిల్లులు చెల్లించకుండా వేధిస్తారా?

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

సుస్థిర అభివృద్ధి సాధనలో భాగంగా "గ్రామ పంచాయతీ పురోగతి"లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 6 గ్రామాలు ర్యాంకులు సాధించడం హర్షణీయమని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు..తెలంగాణలో 25 గ్రామ పంచాయతీలు ర్యాంకులు సాధిస్తే వాటిలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తిమ్మాపూర్, బండపల్లి(చందుర్తి మండలం), గంగ్రపల్లి (జమ్మికుంట మండలం), బల్వంతపూర్ (మల్యాల మండలం), రుద్రంగి, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలు మెరుగైన ర్యాంకులు సాధించడం సంతోషదాయకం. ఆయా పంచాయతీల అభివృద్ధిలో కీలకంగా పనిచేసిన నాటి సర్పంచులు, అధికారులకు నా అభినందనలు. ఇతర పంచాయతీలు కూడా సుస్థిర అభివృద్ధి సాధన కోసం కృషి చేయాలని కోరుతున్నా. అదే సమయంలో పంచాయతీల అభివృద్ధి, ప్రజలక మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అహర్నిశలు కష్టపడిన మాజీ సర్పంచులపట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు తీవ్రమైన నిరక్ష్యాన్ని చూపడం సహించరాని విషయం. ప్రజల కోసం అప్పులు చేసి, ఆస్తులమ్మి పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు ఏళ్ల తరబడి పెండింగ్ బిల్స్ చెల్లించకపోవడం దుర్మార్గం. ఇకనైనా వెంటనే మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ సర్పంచులు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పడం తథ్యమని ఆ ప్రకటనలో ఆయన వివరించారు...

# మహిళల భద్రతకు భరోసాగా షీ టీం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

మహిళలు, బాలికల భద్రతకు కమిషనరేట్ లోని షీ టీం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంస్థలు , మహిళలు పనిచేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నమని తెలిపారు. గడిచిన నెల రోజుల్లో మహిళలను వేధిస్తున్న వారిపై 08 క్రిమినల్ కేసు నమోదు చేశామని, 15 మంది పోకిరీలకు కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించినట్లు తెలిపారు . 65 హాట్స్పాట్ కేంద్రాలలో నిఘా ఉంచగా ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 16 మంది పోకిరిలను రెడ్ హాండెడ్ గా పట్టుకొని కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు "టి సేఫ్"యాప్ వినయోగించుకోవాలని, మీ ప్రయాణం లో భరోసా ఇస్తుందని తెలిపారు.. విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 8712670759 నెంబర్ కు లేదా డయల్ 100కు లేదా పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చుని కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా మహిళలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని సూచించారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.





## తేనె టీగల దాడిలో గాయపడిన విద్యుత్ ఉద్యోగులకు పరామర్శ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో బుధవారం ఉద్యోగులు విద్యుత్ లైనుకు అడ్డం ఉన్న చెట్ల కొమ్మలు కొడుతూ ఉండగా తేనెటీగలు దాడి చేయగా పలువురు విద్యుత్ ఉద్యోగులు గాయపడ్డారు. 132/33 కెవి



తాడికల్ ఫీడర్ మీద తుమ్మనపల్లి గ్రామం వద్ద చెట్లు కొడుతుండగా అక్కడ ఉన్న తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో ఫోర్‌మెన్ తాండ్ర పురుషోత్తం, ఎల్ఐ శ్రీనివాస్, ఎల్ఎం రుద్రారపు స్వామి, ఏఎల్ఎం కె. తిరుపతి, గట్టు బళ్ళు, షబ్బీర్, శాంతన్, జి. రమేష్ లు గాయపడ్డారు. వెంటనే వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి, ఎస్ఆర్ హాస్పిటల్ కు తరలించి చికిత్స చేయించారు. కాగా గాయపడ్డ వారిని హుజురాబాద్ డివిజన్ డిఈ లక్ష్మారెడ్డి, ఏడిఈ శ్రీనివాస్, టౌన్ ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్, రూరల్ ఏఈ పి. జనార్ధన్, పలుగురు ఉద్యోగులు పరామర్శించారు.

## సీనియర్ జర్నలిస్ట్ కు మాతృవియోగం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తిరునగరి ఆంజనేయస్వామి మాతృమూర్తి తిరునగరి శేషమ్మ (88) బుధవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సలు చేయించు కుంటుంది. కాగా బుధవారం కరీంనగర్ లో ఆమె మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. ఒక కుమారుడు టి. రమేష్, కుమార్ రిటైర్డ్ టీచర్ కాగా, మరొక కుమారుడు టి. వెంకటేశ్వర స్వామి హాన్స్ ఇండియా కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. ఆమె మృతి పట్ల సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, ఆవునురి సమ్మయ్య, గడ్డం రాజిరెడ్డి, సురేష్, బాబు, కిరణ్ కుమార్, రవీందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, కార్యదర్శి కామని రవీందర్, మక్సూద్, తిరుపతి, పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు.

## కమిషనర్ ను అభినందించిన ఆర్డీ ఏంఏ షాహిద్ మసూద్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూళ్లలో 100 శాతం వసూళ్లు చేసి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ను బుధవారం ఆర్డీ ఏంఏ షాహిద్ మసూద్ అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి చెందిన ఆస్థి పన్నుల వసూళ్లలో 5 మినయింపులో ఏప్రిల్ 30 వరకు వసూలు చెయ్యాలని, ప్రజలకు అధిక మొత్తం అవగాహన కల్పించి ఎక్కువ మొత్తంలో ఆస్థి పన్నుల వసూళ్ళు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ నరేష్, టిపిఓ శ్రీధర్, జేఏఓ రాజశేఖర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, హెచ్ఏ మహేష్, ఎస్ఐ బోళ్ళ సదానందం, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆవిర్భావ దినోత్సవాలు వారం రోజుల పాటు సేవా కార్యక్రమాల నిర్వహణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ ప్రాంతంలో వారం రోజులపాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభద్రత, రక్షణ విషయంలో రాజీ



లేకుండా మనదేశ శక్తిసామర్థ్యాలను ప్రధానమంత్రి మోడీ ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. మహనీయుల స్ఫూర్తి తీసుకొని నాయకులు, కార్యకర్తలందరూ కష్టపడి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి సమాయత్తం చేస్తే కచ్చితంగా రానున్న హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ పైల్ల వెంకటరెడ్డి, నాయకులు నల్ల సుమన్, కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, కో కన్వీనర్స్ అంకతి వాసు, పోతుల సంజీవ్, సీనియర్ నాయకులు కళ్లెపు రేణుక, గూడూరి రామిరెడ్డి, గూడూరి మల్లారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యాంశాని శశిధర్, యాల సంజీవరెడ్డి, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, కొడిమ్యాల పవన్, భాస్కర్ యాదవ్, నగేష్, తాళ్లపల్లి దేవేంద్ర, మొలుగురి అపర్ణ, యాళ్ల లీల, మాటూరి స్వర్ణలత, గుడిపాటి కొండల్ రెడ్డి, బెజ్జంకి రాజేందర్, యాట రాజేష్, కుసుమ సమ్మయ్య, పల్లె వీరయ్య, గుల్ల అనిల్, అరుణ్, గుండేటి భార్గవ్, క్యాశ వెంకటేష్, గరిగె శివ కృష్ణ, చతర్ సింగ్, తాళ్లపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడే పార్టీ బిజెపి

**-- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె కృష్ణ**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాజ్యాంగాన్ని కాపాడే పార్టీ బిజెపి నే అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె కృష్ణ అన్నారు. జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్నె కృష్ణ, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడుతూ బిజెపి పార్టీ స్థాపించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రతి బూత్ స్థాయిలో బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు బిజెపి జెండా ఎగురవేసి, బిజెపి జెండాలతో వాడ వాడలో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. బిజెపి పార్టీ నలభై ఐదు సంవత్సరాల కాలంలో పార్టీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రాజేష్ ఠాకూర్, కొరె రవిందర్, మోతె స్వామి, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, కొమ్ము అశోక్, రాచపల్లి ప్రశాంత్, వేముల జగన్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కేస స్వరూప, కనుమల్ల లక్ష్మి, భాగ్య, రాకేష్ ఠాకూర్, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఎర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## మున్సిపల్ ఉద్యోగి ఫిట్టర్ సంపత్ రావు పై విచారణ పూర్తి

**-- ఆర్డీ ఏంఏ షాహిద్ మసూద్...**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న సంపత్ రావు తప్పుడు ధృవపత్రాలు పెట్టి ఉద్యోగం చేస్తున్నాడని, అతనిపై విచారణ చేయాలని జమ్మికుంట పట్టణానికి చెందిన పబ్బు శ్రీనివాస్ ఇచ్చిన



ఫిర్యాదు పై స్పందించిన అధికారులు బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీలో ఆర్డి ఎంఏ షాహిద్ మసూద్ విచారణ చేపట్టారు. సంపత్ రావు, ఫిర్యాదు దారు పబ్బు శ్రీనివాస్ ల స్టేట్మెంట్లను రికార్డు చేసి పూర్తిగా విచారణ నిర్వహించారు. ఫిట్టర్ విధులకు కావలసిన ఎటువంటి పత్రాలు లేకండా విధులు నిర్వహిస్తున్నారని, ఇచ్చిన ఫిర్యాదు అధారంగా విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంపత్ రావు యొక్క ఐటిఐ సర్టిఫికేట్ పరిశీలన చేసి ఈ సందర్భంగా ఆర్డీ ఏంఏ షాహిద్ మసూద్ మాట్లాడుతూ పూర్తి నివేదకను సిడిఏం ఏ. అధికారి హైదరాబాద్ కి అందజేయనునట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్, మేనేజర్ జి. రాజిరెడ్డి, ఆర్డి ఆఫీస్ మేనేజర్ గుర్రపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

వీణవంక, ప్రభాత వార్త:

భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత గంగాడి తిరుపతి రెడ్డి లు అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర బుధవారం మండలంలోని వల్భాపూర్, నర్సింగాపూర్, రెడ్డిపల్లి, కనపర్తి, కిష్టంపేట గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీని, భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ లను బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ మనుగడ కోసం పార్లమెంట్ లో రాజ్యాంగాన్ని సవరించాలని, రిజర్వేషన్లతో పదవులు అనుభవిస్తున్న అమిత్ షా లాంటి వారు అవమాన పరిచినందున, దీనికి నిరసనగా ఏఐసిసి ఆదేశాల మేరకు కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కాబట్టి ప్రజలంతా రాబోయే కాలంలో బీజేపీ పార్టీ నీ ఓడించి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కడితే రాజ్యాంగం రక్షించబడుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, యువ నాయకుడు రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు శ్రీపతి రెడ్డి, రషీద్, సునీల్, సతీష్, దేవాదాయ కమిటి మెంబర్ మధుకర్ రెడ్డి, కట్ట తిరుపతి రెడ్డి, జయపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, వెంకన్న, శ్రీపాల్ రెడ్డి, సమ్మిరెడ్డి, గట్టయ్య, సురేశ్, సంపత్, సౌందర్య, మహిపాల్ రెడ్డి, ప్రసాద్ తో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-- గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరలు తగ్గించాలి...**

భారత ప్రభుత్వం ఆయిల్ కంపెనీలకు సుంఖం పెంచాలనే ఆదేశించడం తో పెట్రోల్, డీజిల్, గ్యాస్ లపై పేద, బడుగు వర్గాల పై ఆర్థిక భారం పడుతుందని, వెంటనే ధరల పెరుగుదలను విరమించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సీనియర్ నేతలు గంగాడి తిరుపతి రెడ్డి, హుస్సేన్, చినాల ఐలయ్య లతో పాటు కాంగ్రెస్ నేత లు, కార్యకర్తలు డిమాండ్ చేశారు.



# మద్దతు ధరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**- ధాన్యం కొనుగోలుపై శిక్షణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మద్దతు ధరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సుమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలుపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొద్కలెన మోలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు. వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, 2లెట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ 2లెన్ ఓపిఎంఎస్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓపిఎంఎస్ ట్యాబ్‌లను చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాలను ఎర్ర రంగు దారంతో, దొడ్డు రకం దాన్యం బస్తాలను పచ్చ రంగు దారంతో కొట్టాలని, సన్న రకం దాన్యం సంచలపై ఎరుపు రంగుతో ముద్రలు వేయాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం దాన్యం దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు హమావెళ్లి బ్యాచ్ లను, వెయింగ్ కాంటాలను ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం రవాణా చేసేటప్పుడు కూడా సన్న రకం దొడ్డు రకం వేర్వేరు లారీలో పంపాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలులో ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సెంటర్ ఇన్చార్జిలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులపై తనిఖీలు ఏవి?

**-అధికారుల అండదండతోనే మెడికల్ దందా**

**-మెడికల్ మాఫియాలో ఆర్ఎంపి పిఎంపీల పాత్ర**

**-పల్లెల్లో ఆర్ఎంపీలే డాక్టర్లుగా చలామణి**

**-మామూళ్ల మత్తులో డ్రగ్ అధికారులు**

ఎలిగేడు-ప్రభాతవార్త:



మనిషికి ప్రాణం మీదికి వస్తే నాణ్యత గురించి చూడకుండా ఎన్ని డబ్బులు పెట్టైనా మందులను కొనుగోలు చేస్తారు ప్రజల బలహీనతలను క్యాష్ చేసుకుంటూ మెడికల్ మాఫియాతో చేతులు కలిపి మెడికల్ షాప్ యజమానులు ఇష్టానుసారంగా డబ్బులు తీసుకుంటూ నాణ్యతలేని మందులను అమ్ముతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతు న్నాయి మెడికల్ షాపులను తనిఖీ చేసి మందుల కొనుగోలు నాణ్యత ఫార్మసిస్ట్ ఉన్నాడా లేదా అని తనిఖీ చేయవలసిన డ్రగ్ అధికారులు నెలనెల మామూలు తీసుకుంటూ మెడికల్ షాపులను తనిఖీ చేయడం లేదనే ఆరోపణలు వ్యక్తంఅవుతున్నాయి. ఎలిగేడు మండలంలో అర్హత లేని వ్యక్తులు బీఫార్మసీ సర్టిఫికెట్లు లేని వారు వేరే వాళ్ళ పేరు మీద ఉన్న సర్టిఫికెట్స్ తో మెడికల్ షాపులను నిర్వహిస్తున్న అధికారులు తనిఖీ చేయడం లేదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి తనిఖీ చేయాలన్న మెడికల్ షాప్ యజమానులకు ముందస్తు సమాచారం ఇచ్చి తూతూ మంత్రంగా తనిఖీ చేసినట్లు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి డ్రగ్ అధికారుల నిరక్ష్యంతో ఫార్మసిస్టులు కాని వారు సైతం మెడికల్ షాపులు పెడుతుండడం తో అధికారుల నిఘా క రువైందా అధికారుల అండదండలతోనే మెడికల్ దందా నడిపిస్తున్నారా అని అనుమానాలు ప్రజల మనసులో రేకెత్తిస్తున్నాయి తనిఖీలకు పోయి లోపాలను సరి చేయవలసిన డ్రగ్ అధికారులు లోపాలను అడ్డం పెట్టుకొని అడ్డంగా తినేస్తున్నారనే విమర్శలు న్నాయి. ఇదే అదనగా మెడికల్ షాప్ ల యజమా నులు నాసీ రకం మందులు అనుమతి లేని మందుల షాపుల నుండి తీసుకురావడం కిరాణా షాపుల్లో కూడా మందులను విక్రయిస్తున్నారు ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను ఇవ్వరాదని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేటు వైద్యుల వద్ద వైద్యం నేర్చుకున్న ఆర్ఎంపి పిఎంపీలు రాసిన మందుల చిట్టి ఆధారంగా ప్రజలకు మందులు విక్రయాలు సాగిస్తూ ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో చేర్చుతున్నారని ప్రజల్లో చర్చ జరుగుతుంది పల్లెల్లో ఆర్ఎంపీలు అంటే ప్రథమ చికిత్స కేంద్రాలు అనే విషయాన్ని మర్చిపోయి తామే డాక్టర్లమన్న రీతిలో గ్రామాల్లో వైద్యం అందిస్తున్న తనిఖీలు చేసి చర్యలు తీసుకోవలసిన వైద్యాధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి ఆర్ఎంపి పిఎంపీలకు అనుమతి ఇస్తుంది అధికారులేనా అధికారుల అండదం డలతోనే మెడికల్ దందా ఇటు ఆర్ఎంపీలు డాక్టర్లుగా చెలమని అవుతున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి కొంతమంది ఆర్ఎంపి పిఎంపీలు కార్పొరేట్ ఆసుపత్రులతో సంబంధాలు పెట్టుకుని కమిషన్ల కోసం రోగులను ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్ళమని ప్రోత్సహిస్తున్నారనే వాదనలు ఉన్నాయి మారుమూల గ్రామాల్లో కిరాణా షాపుల్లో మందులు దొరుకుతుంటే బాధ్యులు డ్రగ్ అధికారులు కారా అని ప్రశ్నిస్తున్నారు వైద్యం వ్యాపారంగా మారడంతో ఈ చిన్న వ్యాధి కైనా టెస్టుల పేరిట ప్రవేట్ ఆసుపత్రులు వేలల్లో డబ్బులను వసూలు చేస్తున్నాయి ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి మండల కేంద్రాల్లో ఆరోగ్య కేంద్రాలు ప్రతి మూడు గ్రామాలకు ఒకటి పల్లె దావకానను నిర్మించి మెరుగైన వైద్యం అందించేందుకు అనుభవం ఉన్న డాక్టర్లు నియమించిన ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు ఎందుకు రావడం లేదో వారికి అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్యం దొరుకు తుందని ప్రచారం చేసి ప్రైవేటు వైద్యానికి చెక్ పెట్టవలసిన బాధ్యత అందరిపై ఉంది కనీస అర్హత లేకున్నా ఆర్ఎంపి పిఎంపీల వద్ద వైద్యానికి ప్రజలు ఎందుకు వెళ్తున్నారో వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసింది పీఎంపీలకు అడ్డకట్ట వేస్తే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు స్వచ్ఛందంగా వచ్చే విధంగా అధికారులు చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సిపిఐ అగ్రనేత చంద్ర రాజేశ్వర రావు 31వ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర రావు 31వ వర్ధంతిని గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర రాజేశ్వర రావు చిత్ర పటానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కె.స్వామిలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు విలువల చిరునామా చంద్ర రాజేశ్వర రావు అని అన్నారు. తన యావదాస్తిని పేదలకు పంచిన త్యాగశీలి, ధనిక పేద తేడాల్లేని సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తని కొనియాడారు. చంద్ర రాజేశ్వర రావు రాసిన వీలునామా మనందరికి స్ఫూర్తిదాయకమని, సిఆర్ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, శనిగరపు చంద్ర శేఖర్, మార్క పురి సూర్య, రేణుకుంట్ల ప్రీతం, చిలుముల రాజయ్య, ఆసాల నవీన్, పడాల కనక రాజు, బూడిద మల్లేష్, శనిగరపు తిరుమల, భాగ్య, రాజమ్మ, కల్వల జగన్ తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త



# కాలం చెల్లిన పదార్థాలతో తినుబండరాల తయారీ

**- గోదావరిఖనిలో వెలుగు చూసిన ఘటన**

**- ఓ బేకరీ షాపు యజమానికి భారీ జరిమానా**

గోదావరిఖని, ప్రభాతవార్త:





కాలం చెల్లిన ముడి పదార్థాలతో కేకులు, స్వీట్లు తయారు చేస్తున్న సంఘటన గోదావరిఖనిలో వెలుగు చూసింది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆ షాపు యజమానికి రామగుండం నగరపాలక సంస్థజరిమానా విధించింది. రామ గుండం నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖనిలో పలు బేకరీ షాపులపై ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్షీ ్మ నగర్ లోని సిరి కేక్స్ అండ్ మోర్ దుకాణంలో తనిఖీలు చేయగా కాలం చెల్లిన రసాయనాలు, ఇతర పదార్థాలతో కేకులు, స్వీట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించి రూ.20 వేలు జరిమానా విధించారు. చట్ట ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని వెల్లడించారు. ఈ తనిఖీలలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అనుబంధ ఎన్ఎస్‌యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని గోదావరిఖనిలోని రీగల్ చౌరస్తా వద్ద ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్ఎస్‌యుఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా విద్యార్థులందరికీ ఎన్ఎయుఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో విప్లవాత్మక మార్పు కోసం యువత ముందుకు రావడానికి ఎన్ఎస్‌యుఐ మంచి మార్గమని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువతకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులున్నారు.

# హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్

## బిజెపి కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**చొప్పదండి ప్రభాతవార్త,** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు ఈ మేరకు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకదినోత్సవం సందర్భంగా నిర్వహించబోయే అభయాన్ కార్యక్రమంలో భాగంగా మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యులు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైపాల్యాలను ఎండగడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.1984 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రెండు సీట్ల నుండి 2024 లో 300 సీట్ల వరకు ఏ విధంగా ఎదిగింది ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది అనే దానిపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర



ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి సింగిరెడ్డి భూమిరెడ్డి గంటల రమణారెడ్డి మొగిలి సారయ్య సుదర్శన్ రెడ్డి కిట్టు గౌడు నరసింహారెడ్డి డి సంపత్ ఎడ్ల సురేష్ పాలోజి వెంకటరమణ విలాసాగరం అంజయ్య బద్దనపల్లి రాజేందర్ పెద్ది వీరేశం చందు కనకం శ్రీనివాస్ జక్కుల శంకర్ కొమ్ము రమేష్ విటల్ జక్కుల అంజయ్య కుక్కల అంజయ్య చాతర్ల శ్రీనివాస్ సాదుల రమేష్ దయ్యాల శేఖర్ యముండ్ల రవి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల డీలర్లతో సమావేశం


చొప్పదండి ప్రభాతవార్త,



రైతులు వేసే వానాకాల పంటలపై అవగాహన కల్పించేందుకు ఎరువుల డీలర్లతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు డీలర్లు విత్తనాలు ఎరువులు పురుగుల మందుల రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించేందుకు కృషి చేయాలని అన్నారు నాసిరకం విత్తనాలను రైతులకు క్రయవిక్రయాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు గడువు ముగిసిన స్టాకును ఉంచుకోవద్దని సూచించారు ఈ పోస్ ద్వారా అమ్మకాలను చేపట్టాలని సూచించారు నిల్వకి షాపులో ఉన్న స్టాక్ రిజిస్టర్లు కరెక్టే ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో గంగాధర ఏ డి ఏ ప్రియదర్శిని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పలువురు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

# గణిత ఒలంపియాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి డి. శ్రీరుతిక్ గణిత ఒలంపియాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల సహకారంతో ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకొని దీకొండ శ్రీరుతిక్ గణిత ఒలంపియాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు.. సరైన శిక్షణతో పాటు విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివితే దేనినైనా సాధించవచ్చునని అందుకు ఉదాహరణ శ్రీరుతుక్ అని తెలిపారు.శ్రీరుతిక్ చురుకైన, క్రమశిక్షణ కలిగిన విద్యార్థి అని భవిష్యత్తులో ఐఐటీలో సీటు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్, సమత, లక్ష్మి, వేణు, ఫర్జానా తదితరులు దీకొండ శ్రీరుతిక్ నుఅభినందించారు

# బిజెపి పట్టణ క్రియాశీలక సభ్యుల సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణ కేంద్రము లోని భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో బిజెపి పట్టణ అద్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారుఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ వాసాల రమేశ్ పాల్గొని మాట్లడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ నాయకత్వం స్థాపన దివాస్ కార్యక్రమం సందర్భంగా ఈనెల 6 నుంచి 12 వరకు కార్యక్రమాలు ప్రతి వార్డులో జరగనున్నాయని కాబట్టి ప్రతి బూత్ వార్డు కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని పట్టణ కమిటీ లు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ, బీజేవైఎం కార్యదర్శి గుర్రం సమరసింహ రెడ్డి, పట్టణ నాయకులు జిట్ట కుమార్, వడ్లూరి సుధాకర్, చల్ల అనుష్, స్వర్గం కళ్యాణ్,గంగారాం, అర్థవెల్లి శ్రీను,సంతోష్, ఆదిత్య, చందు,ప్రశాంత్, మధు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ పార్టీకి 25ఏళ్ళు పూర్తి

### తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్
### భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీ దే
### బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.
### సుంకె రవిశంకర్మాజీ ఎమ్మెల్యే

**గంగాధర..ప్రభాతవార్త** బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం నియోజకవర్గంలోని గంగాధర మండలం మధురనగర్ శుభమస్తు పంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు.నీరు, నిధులు, నియామకాల్లో జరుగు తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం, తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్,సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిందన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్గా ఆవిర్భ వించిందన్నారు.ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని,రైతులకు, బడుగు, బలహీన వర్గాలకు, దళితులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్ దన్నారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశానిర్దేశం చేయనున్నారని, సభకు తరలి వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో భాగస్వామ్యం చేసి వేలాదిగా సభకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చొప్పదండి వార్త

# సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న సీఎం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు ప్రభాతవార్త,



సన్నబియాన్ని పంపిణీ చేస్తూ పేదల కడుపు నింపుతున్నారని మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి అని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని దేశరాజు పల్లి గ్రామంలో సన్నబియాన్ని ఆయన ప్రారంభించి సన్నబియ్యం ది లబ్ధిదారులు కడపల రాజమ్మ అచ్చయ్య ఇంట్లో సన్నబియ్యంతోవండిన భోజనాన్ని సహపంక్తి భోజనంగా చేసి మాట్లాడారు భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలోనే సన్నబియాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు ఆనాడు దొడ్డు బియ్యం తినలేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి వైస్ చైర్మన్ సత్యం మండల తహసిల్దార్ ఎంపీడీవో మాజీ ఎంపీపీ జవాజి హరీష్ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**గంగాధర..ప్రభాతవార్త** గంగాధర మండలం ఇస్లాంపూర్ లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు



ఎమ్మెల్యే ను సన్మానించారు. అనంతరం ఉప్పరమల్యాల లో నిర్వహించిన పోచమ్మ బోనాలలో ఎమ్మెల్యే పాల్గొని నెత్తిన బోనమెత్తి గ్రామస్తులతో కలిసి పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,ముద్దంజమున నగేష్,వంగ శ్రీధర్ గౌడ్, దోమకొండ మహేష్,కర్ర బాపు రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీకొండ మధు, పెంచాల చందు, ముచ్చె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి నీరు కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం పర్యటన



**బోయిని పల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండల్ కొత్తపేట గ్రామంలో సర్వే ఆఫ్ ఇండియాకు సంబంధించిన బృందం పర్యటించిందని ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఈ ఈ అభిషేక రావు తెలిపారు ఇందులో భాగంగా గ్రామంలో మంచినీటి సరఫరా స్థితిగతులు వివిధ కులాల జీవన ప్రమాణాలు వృత్తులు తదితరులు సేకరించారని తెలిపారు ఈ బృందం మండలంలో మరో రెండు రోజులు సర్వే చేస్తారని శ్రీ నిని జానకి వేములవాడ ఇన్చార్జ్ ఈ డి ఈ రవిశంకర్ గారు గ్రామ కార్యదర్శి బృందం సభ్యులు పాల్గొన్నారు.

# రైతన్న కళ్లల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోల కేంద్రాల ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త.



రైతన్న కళ్లల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని బాలనగర్, రూరల్ మండలం చెక్కపల్లి, మల్లారంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వర్లును చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50శాతం కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని, ఏక కాలంలో రైతుల ప్రయోజనాల కోసం 21వేల కోట్ల మేర రుణ మాఫీ చేశారని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ధన్యాం కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాసేవారని, ప్రజా ప్రభుత్వంలో రైతులకు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎఎంసి చైర్మన్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, నాయకులు సంగె స్వామి యాదవ్ తదితరులున్నారు.

# అంబులెన్స్ ఇచ్చి మూడేళ్లు .. వినియోగానికి ఎన్నేళ్లు

## నిరుపయోగంగా ప్రతిమ ఫౌండేషన్ అంబులెన్స్

చందుర్తి,ఏప్రిల్09: ప్రభాతవార్త:

ప్రజారోగ్య సౌలభ్యం కోసం ప్రతిమ ఫౌండేషన్ వారు విరాళం ఇచ్చిన అంబులెన్స్ వాహనం వృధాగా ఉండడం విమర్శలకు తావిస్తోంది, చందుర్తి మండల కేంద్ర గ్రామ పంచాయతీకి మూడేళ్ల క్రితం ప్రతిమ ఫౌండేషన్ అధినేత, భాజపా సీనియర్ నేత చెన్నమనేని వికాస్ రావు చేయూత తో చందుర్తి గ్రామపంచాయతీకి అంబులెన్స్ అందజేశారు, కాగా కొన్నాళ్లుగా అంబులెన్స్ వినియోగం లేకపోవడంతో అలంకారప్రాయంగా మిగిలింది, అంబులెన్స్ బ్యాటరీ సంవత్సర క్రితం చెడిపోవడంతో బ్యాటరీ సమకూర్చే వారు లేకపోవడంతో వాహనం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎండకు ఎండతూ వానకు నానుతుంది, ప్రతిమ ఫౌండేషన్ వారు వేములవాడ నియోజకవర్గంలో 11 అంబు లెన్సు లను అందజేశారు, అన్ని గ్రామాల్లో అంబులెన్స్ లు సక్రమంగా నడుస్తున్నప్పటికీ చందుర్తి మండల కేంద్రానికి సంబంధించిన అంబులెన్స్ మాత్రం నిరుపయోగంగా మారింది, అంబులెన్స్ లో ఏసీ, ఆక్సిజన్ ఇతర సౌకర్యాలు ఉన్నప్పటికీ వినియోగించుకోవడంలో గ్రామానికి చెందిన



నాయకులు విఫలమవుతున్నారు, ఇప్పటికైనా అంబులెన్స్ కు బ్యాటరీని అమర్చి వినియోగం లోకి తెస్తే వివిధ గ్రామాల వారికి అవసరాలకు ఉపయోగపడనుంది.

# రాములవారు తెలంగాణ ప్రజలను చల్లంగా చూడాలి

- రామాలయంలో రామన్న ప్రత్యేక పూజలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



శ్రీ సీతారామ చంద్రస్వామి వారు తెలంగాణ ప్రజలను చల్లంగా చూడాలని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు వేడుకున్నారు. కొనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా మల్కపేట వాస్తవ్యులు చల్మెడ ఆనంద రావు, వారి కుటుంబ సభ్యులు సమక్షంలో ప్రతిష్టించబడిన శ్రీ సీతారామ చంద్ర హనుమాన్ సమేత రామాలయంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం ఈ వేడుకల్లో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, మాజీ ఎంపిపి దేవయ్య, ఫ్యాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు తదితరులున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

చందుర్తి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల ఇన్చార్జి సంగీతం శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలం మర్రిగడ్డ,మూడ పల్లి, అనంతపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో బుధవారం రోజున జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అంబేద్కర్, గాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరి రక్షి ంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, మూడు గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన కాంగ్రెస్ పాదయాత్రకు భారీ స్పందన లభించింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి, సంతపురి బాలు, బాణాల



రవీందర్ రెడ్డి, దాసు, పుల్కం మోహన్, వట్టిమల రవి,ఏనుగుల లచ్చిరెడ్డి, నాగం గణేష్, శ్రీనాథ్, దారం చంద్రం, భీమ్ రాజు కనకరాజు, కాసారపు శ్రీనివాసరెడ్డి తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ వార్షికోత్సవ వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పిఎం శ్రీ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ



కార్యక్రమంలో ఎంఇఒ, ప్రధానోపాధ్యాయుడు మదన్,సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, కమిటీ చైర్మన్ కాసర్ల వసంత తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## గర్భిణులు, బాలింతలతో సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ న్యూ అర్బన్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం 1లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు బరువులు తీసి, పుట్టిన వెంటనే ముర్రి పాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, పిల్లలకు, తల్లులకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కె.అంజమ్మ, న్యూఅర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ, అంగన్‌వాడీ టీచర్ మంజూల, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## మల్కపేటలో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గీతాభారతి, ఉపాధ్యాయులు గుండమనేని మహేందర్ రావు, శ్యాంకుమార్ తదితరులున్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యుఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కొనరావుపేట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు రాజురి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, ఎన్ఎస్‌యుఐ కమిటీ సభ్యులున్నారు.

# రాజ్యాంగానికి ముప్పు తెచ్చే కుట్రలు చేస్తున్న బిజెపి

-ప్రభుత్వంకేంద్రం కుట్రలను కలిసి తిప్పికొడదాం

-మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతున్న బిజెపి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట**

ప్రభాతవార్త-ఎలిగేడు:




భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను నిండు పార్లమెంటులో అవమానపరిచిన కేంద్ర ప్రభుత్వ కుటిల రాజనీతిని ప్రతి ఒక్కరు తెలుసుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు బుధవారం ఎలిగేడు మండలం రేకల్దేవ్ పల్లె నుండి రాముల పల్లె వరకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్రను నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్జన్న మాట్లాడుతూబిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసనలు నడుస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని విమర్శించారు బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగ ఫలాలు అందకుండా బలహీన వర్గాలను మతం ముసుగులో ఉంచుకుంటూ రెచ్చగొట్టే యూనివర్సిటీని తయారుచేసి రాజకీయ లబ్ధి పొందుతున్న అన్నారు డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని చెప్పి ఎన్నికలయ్యాక ఏ ఒక్కరికి అకౌంట్లో డబ్బులు వేయలేదు అన్నారు మొన్న పార్లమెంటు ఎన్నికలకు ముందు అయోధ్యలో రామాలయాన్ని నిర్మిస్తున్నామని రేషన్ బియ్యాన్ని అయోధ్య నుండి వచ్చిన అక్షంతలు అని ఊరురా ప్రచారం చేసి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని లబ్ధి పొందింది అన్నారు కులాల మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందడం బిజెపికి కొత్త కాదని ఎన్నికల అప్పుడు ఏదో ఒకటి హిందూ ముస్లిం గొడవలు సృష్టించి హిందువులను రెచ్చగొట్టి అధికారులకు వస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పుడు గ్రామాల్లో నిరుపేద కూలీలకు పని కల్పించాలని ఉద్దేశంతో పార్లమెంటులో ఉపాధి హామీ చట్టాన్ని తెస్తే బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ ఉపాధ్యాయుని చట్టాన్ని తీసివేసే కుట్ర చేస్తుందన్నారు బిజెపి కుట్రలను తిప్పి కొట్టేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సంతోషరావు మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు పరశురాములు గౌడ్ కొండ తిరుపతి గౌడ్ దేవరాజు ఎలిగేడు మాజీ ఉపసర్పంచి వెంకటేశ్వరరావు రమేష్ వెంకటేష్ గౌడ్ సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు సింగిల్ విండో డైరెక్టర్లు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మంథని వార్త

## గాజులపల్లిలో ఉచిత వైద్య శిబిరం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలో గాజులపల్లి గ్రామంలో శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడ్ కవర్ హాస్పిటల్ వైద్య బృందం చే గాజులపల్లి గ్రామంలో పటేల్ కేర్ వారు ఈసీజీ బిపి షుగర్ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్, గాజులపల్లి మాజీ సర్పంచ్ కరెంగుల సుధాకర్, పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం, బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ

తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ లేకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని బిసి బాలుర వసతి గృహాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బీసీ బాలుర వసతి గృహంలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ధరణి దరఖాస్తుల పెండింగ్ ఉంచకుండా చూడాలని అప్లికేషన్ల ను పెండింగ్ లో ఉంచకుండా చూడాలని అన్నారు బిసి బాలుర వసతి గృహంలో 9 లక్షల రూపాయలతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని వసతి గృహంలో డోర్స్, కిటికిలు, టాయిలెట్స్, విద్యుత్ మరమ్మత్తు పనులు, పేయింటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. వసతి గృహంలో షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ సునీత, ఏఈ జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ ప్రభాత వార్త:



మంథనిలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు యువ నాయకులు శీను బాబు ఆదేశాల మేరకు బుధవారం మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంథని మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు జంజర్ల శైలేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, పేరావేనా లింగయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, దొరగార్ల శ్రీనివాస్, పెరుగు తేజ పటేల్,రొడ్డ రాజేశ్వర్ రావు,రాజమల్లు,మంథని శ్రీనివాస్, రాధారపు నితీష్,నల్ల రాజశేఖర్,శీలం ఈశ్వర్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ. సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ పంచిక దేవేందర్ యాదవ్. నాయకులు,నాంపల్లి సతీష్, జంజర్ల రాకేష్,పొరండ్ల రంజిత్, ఫైహిమ్,నాగుల రాజయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రామగిరి ప్రభాతవార్త:



కలవచర్ల గ్రామంలో తేది.11.04.2025 రోజున పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మరియు తేదీ.12.04.2025 నుండి 13.04.2025 వరకు జరిగే పోచమ్మ కొలుపు కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు పోచమ్మ తల్లి విగ్రహాలను గ్రామ పెద్దలు అందరు కలిసి కలవచర్ల గ్రామానికి తీసుకు వచ్చారు. అనంతరం గ్రామంలోని వాడవాడల్లో ఊరేగింపుగా తీసుకువెళ్ళగా మహిళా మణులు మంగళారతులతో స్వాగతం పలుకుతూ జలాభిషేకం చేయడం జరిగింది. కలవచర్ల గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తేది 11.04.2025 నుండి 13.04.2025 వరకు జరిగే పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు పోచమ్మ కొలుపు కార్యక్రమాన్ని విజయవంతం చేసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ (డి)లో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లోని కృష్ణానగర్, ఫైవింక్లయిన్, భగత్‌సింగ్ నగర్ ఏరియాకు చెందిన పలువురు యువకులు, మహిళలు టిఆర్ఎస్ (డి) పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తోడేటి బిక్షపతి, బాలసాని కొమురయ్య గౌడ్, వరికొప్పుల సంపత్, శ్రీనివాస్, బాలసాని సరోజన, ములుకుంట్ల గంగమ్మతోపాటు మరో 25 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డి పార్టీ యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తోడేటి స్వరూప, జిల్లా కార్యదర్శి మామిడిపల్లి శ్రీనివాస్, క్రజెపాల్ గౌడ్, శ్రీనివాస్, ఓదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

వెల్గటూర్ ప్రభాతవార్త:

వెలగటూర్ మండలంలోని జగదేవ్పేట గ్రామంలో ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన సంగిపు మహేష్ 40 బుధవారం ప్రమాదవశాత్తు చనిపోయాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గత కొంతకాలంగా ఫిట్స్ వ్యాధి తో బాధపడుతూ ఉండేవాడు. బంధువుల ఇంటికి శుభకార్యం ఉండగా అతని కుటుంబ సభ్యులతో కలిసి వచ్చినాడు. బహిర్భూమి తీర్చుకోవడం కోసం గ్రామ శివారులోని వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లగా అక్కడే ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామసభలో ఫిర్యాదు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో ప్రత్యేకధికారి రామగిరి మండల తహసీల్దార్ సుమన్ కు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తే చంద్రమోళి, దాసరి శివ, నేదురి సురేష్ ఫిర్యాదు చేశారు.బేగంపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎస్సీ సామాజిక వర్గం పేరుతో గ్రామంలోని ఎస్సీల భూములను ఆక్రమించుకొని తానొక్కడే లబ్ధి పొంది మిగతా ఎస్సీల పొట్ట కొడుతున్నాడని, ఎస్సీల భూములను లాక్కొని సదరు భూములను అమ్మకానికి పెట్టిన వ్యక్తిపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కల్లెడ సెక్టార్ 3 అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ సెక్టర్ 3 అంగన్వాడి కేంద్రంలో లో పోషన్ పక్వాడ్ ప్రోగ్రాంలో భాగంగా గర్భిణీల బాలింతల గృహ సందర్శన చేసి గర్భిణీలకు డెలివరీ అయిన తరువాత గంటలోపే ముర్రుపాలు ఇవ్వాలి అని ఇందులో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది కాబట్టి కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని చెప్పడం జరిగింది మొదటి 1000 రోజుల పోషకాహారం గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎ కళావతి ఎ ఎన్ ఎం సంధ్యారాణి మహిళలు పాల్గొన్నారు



# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**వీడ్కోలు సమావేశంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి**

ఎండపల్లి ప్రభాతవార్త:

నిరంతర క్రమశిక్షణ, పట్టుదల లక్ష్యసాధన కొరకు కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని దేశ నిర్మాణంలో దేశ రక్షణకై అంకితమయ్యే భావి భారత పౌరులుగా ఎదగాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి విద్యార్థులకు హిత బోధ చేశారు మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో .5వ తరగతి పూర్తిచేసుకుని ఆరో తరగతి వెళ్లబోతున్న విద్యార్థిని విద్యార్థులకు 4వ తరగతి విద్యార్థులు ఈరోజు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు .అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులు ఈ పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఈ పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణ విద్య అభ్యసన కార్యక్రమాలకు సంబంధించిన అనుభవాలను వివరిస్తూ ప్రాథమిక పాఠశాల గుల్ల కోటను వీడి పోలేమంటూ ఉద్విగ్నంగా కన్నీటి పర్యంతమయ్యారు. మేము కూడా పాఠశాల అభివృద్ధికి



చేయూతనిస్తామంటూ చిన్న వయసులో పెద్ద మనసును చాటుతూ నాలుగు వేల రూపాయల విలువ చేసే బీరువాను పాఠశాలకు కానుకగా అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, మాలతి, ప్రశాంత్, నరేష్ కుమార్ , కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ

గొల్లపల్లి ప్రభాతవార్త:

మండలం లోని మల్లన్నపేట ఉన్నత పాఠశాలకు మండల విద్యాధికారి జమునాదేవి విద్యార్థులకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలన్న సదుద్దేశంతో నలభై వేల విలువ గల వాటర్ ప్యూరిఫైర్ అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జమునాదీవి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా మల్లన్న పేట పాఠశాలలో



ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేశానని జూన్ లో ఉద్యోగ విరమణ చేయబోతున్న సందర్భంగా, తాను పనిచేస్తున్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు త్రాగు నీరు అందించాలనే సంకల్పంతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను అందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య,రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, నందయ్య, రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చిన్నతనం నుండే మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

ధర్మపురి ప్రభాతవార్త:



విద్యార్థులు చిన్నతనం నుండే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని మండల విద్యాధికారిని సీతాలక్ష్మి ్మ అన్నారు. ధర్మపురి మండలంలోని రాజారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ హాజరయ్యారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావులపల్లి వెంకటరమణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సాదు శ్రీకాంత్ , ఉపాధ్యాయులు బండారి సతీష్, చుంచుకాల శ్వేతరాణి, చల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ రైతు వేదిక లో వ్యవసాయ ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపైన అవగాహన సదస్సు నిర్వహించారు జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని చీడ పీడల బెడద తక్కువ ఉంటుందని కోతుల బెడద ఉండదని ప్రస్తుతం టన్ను ధర 21000/ రూపాయలకు చేరుకుందని రైతులు ఆర్థికంగా ఎడగవచ్చని దీని సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దయెత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహిస్తున్నాయని ఆసక్తి గల రైతులు మీ వ్యవసాయ విస్తీరణ అధికారికి గానీ ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ కి కానీ దరఖాస్తులు ఇవ్వవలసింది గా కోరారు కార్యక్రమంలో ఉద్యాన అధికారి స్వాతి లోహియా మేనేజర్ విజయ్ భరత్ పట్టు అధికారి భరత్ ఎఈఓ రవళి మానిటరింగ్ ఆఫీసర్ అన్వేష్ ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ శ్రీ రైతులు పాల్గొన్నారు.

# రామాలయంలో కుంకుమార్చన.. ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు

గొల్లపల్లి ప్రభాతవార్త :



శ్రీరామనవమి ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో మహిళలచే శ్రీ లక్ష్మీ ్మ కుంకుమార్చన, సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో గ్రామంలోని వీదులగుండా శావ తో ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నిత్యహవనం, బలిహరణం అనంతరం అర్చకులు శ్రీ సత్యనారాయణ చార్యులు మంత్రోచ్ఛారణలతో మహిళల చే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం సీతారాముల ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ని వీదులగుండా హనుమాన్ భక్తుల రామ నామ స్మరణ తో శావ ను ఊరేగించారు భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య, కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# క్రియాశీల కార్యకర్తలకు దిశ నిర్దేశం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో బిజెపి క్రియాశీల ముఖ్య కార్యకర్తలతో సమావేశము నిర్వహించినారు ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదరి అశోక్ రావు పాల్గొని గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమాల గురుంచి చర్చించారు ఈ సందర్భంగా అశోక్ రావు మాట్లాడుతూ భవిష్యత్తు లో తెలంగాణ ర్నాష్ట్ర లో రాబోయేది బీజేపీ గవర్నమెంట్ అనీ మొన్న జరిగిన ఎంఎల్ సి ఎన్నికలలో బీజేపీ కార్యకర్తలు ఎంతో కష్ట పడి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఇదే జోష్ తో రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో గల్లీ గల్లీ లో బీజేపీ జెండా ఎగరేయాలి అనీ కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల పైన ప్రజలకు నమ్మకం పోయిందని ఇప్పుడు తెలంగాణ ప్రజల చూపు బీజేపీ వైపు ఉందని రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల లో బీజేపీ విజయం సాధిస్తుందని కార్యకర్తలకు తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ ఓదెల మండలం ఇంచార్జ్ దాత రాకేష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వి రాజ్ ఎర్రవెల్లి అనిల్ రావు ఎండి తాజ్ ఉద్దీన్ పుల్ల సదయ్యా రాంనేని రాజేంద్రప్రసాద్ రాంనేని శివ రాచర్ల అశోక్ కొక్కుల శ్రీకాంత్ ఎంబడి కుమార్ నాగపూరి రాంచెంద్రం గొడుగు బిక్షపతి అగ్గి శ్రీనివాస్ బి సత్యనారాయణ సిరిసేటి వీరేశం నరిగే లక్ష్మణ్ నిర్ల సంతోష్ క్యాతం సాయి బి శంకరయ్య తుడి రాజేందర్ సత్యనారాయణ శ్రీపతి రమేష్ పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## చిల్వాకోడూరులో పోషణ పక్షం

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలం లోని చిల్వాకోడూరు అంగన్వాడి కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమాన్ని సూపర్వైజర్ జానకి ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జానకి మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. వెయ్యి రోజుల్లో 80 శాతం మెదడు, రోగ నిరోధక శక్తి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని అని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. పిల్లలు పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలని 6 నెలలు వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే. విజయలక్ష్మి ్మ,ఎస్. గంగాభవాని , జి. నర్మద ఆయాలు ఎన్. జమున, శ్రీలత, లక్ష్మీ ్మ. వివోఏ కె వాణి, ఆరోగ్య సిబంది , సూపర్వైజర్ సత్యనారాయణ, ఏ ఎన్ ఎం సుమలత ఆశలు ఏ. వకుళ, జి. స్వప్న, గర్భిణులు, బాలింతలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు మెలకువలపై రైతులకు అవగాహన

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు గోడిశేలపేట గ్రామాల్లో ఆయిల్ పామ్ సాగు మెలకువలు, దాని వలన రైతుల కి కలిగే లాభలు మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకి వివరించి, క్షేత్ర సందర్శనలు చేసి రైతులకి ఆయిల్ పామ్ సాగు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్, మోనిక, లావణ్య లు, హెచ్ ఈ ఓ యోహాన్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి వెండి ఆభరణాల బహుకరణ

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలం లోని భీంరాజ్ పల్లి గ్రామానికి చెందిన మారంపల్లి మల్లయ్య కూతురు అఖిల వివాహం సందర్భంగా గ్రామానికి చెందిన బొమ్మెన కుమార్ మాధవి దంపతులు 5 తులాల వెండి పట్ట గొలుసులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో చిర్ర దిలీప్, కొలగాని తిరుపతి, కొలగాని గంగా చారి, స్వామి, సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**-11 నుండి 13 వరకు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు**
**-భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలి**
**-రెండు లక్షల పైన భక్తులు వచ్చే అవకాశాలు**
**-అధికారుల సమన్వయంతో పని చేయాలి**
**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
ఈ నెల 11 నుండి 13 వ తేదీ వరకు




కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్స వాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హనుమాన్ జయంతి ఉత్స వాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ,జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుండి జయంతి కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో 10వ తేదీ లోగా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారు లను ఆదేశిం చారు. 3 రోజుల పాటు లైటింగ్, హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం జరు గుతుందని తెలి పారు. ఈ నెల 11 వ తేదీ రాత్రి నుండి 13 వ తేదీ ఉదయం వరకు సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, సుమారు 45 వేల మంది మాల విరమణ చేస్తారని తెలిపారు. ఈ 3 రోజుల పాటు 14 కౌంటర్లను ఏర్పాటు చేసి సుమారు 5 లక్షల ప్రసాదలను అందుబాటులో జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ ప్రాం గణంలో 64 సి. సి. కెమెరాలు ఉండగా అదనంగా 50 సి. సి. కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగు తుందని, 6 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసిమెడికల్ సిబ్బందిని అందు బాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే 3 రోజుల పాటు సాంస్కృతిక కార్య క్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఇందుకోసం ఒక వేదికను ఏర్పాటు చేసి 100 మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు కొండపైకి వెళ్లేందుకు ఆర్. టి. సి. బస్సులను పెంచాలని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు. చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని, కోనేరు వద్ద భక్తులు అధిక సంఖ్యలో స్నానం ఆచరించే వీలు ఉన్నందున ఎప్పటికప్పుడు నీటిని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారులను, భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు. కేశఖండనకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా కళ్యాణ కట్ట వద్ద ఎక్కువ మంది నాయీబ్రాహ్మణులను ఏర్పాటు చేయాలని, అధికారులకు సూచించారు. పబ్లిక్ టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా,ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జయంతి ఉత్స వాలను విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్,డి. ఎస్పీ., రఘు చందన్, కొండగట్టు ఆలయ ఈ. ఓ. శ్రీనివాస రావ్ , జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ , కలెక్టరేట్ ఏ. ఓ. హకీం, వివిధ శాఖల అధికారులు,మున్సిపల్ కమిషనర్ స్పందన , ఎంపీడీఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదలైన యాసంగి వరి కోతలు

**- 240 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**- జిల్లాలో లక్షా 78 వేల ఎకరాల్లో వరిసాగు**
**- 3 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం సేకరణకు సన్నాహలు**
**- మహిళ సంఘాల ఆద్వర్యంలోనే 191 కేంద్రాలు**
**- కొనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తున్న ప్రభుత్వ విప్, కలెక్టర్‌లు**

సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 08, ప్రభాతవార్త ః





జిల్లాలో యాసంగి వరి కోతల్లో రైతులు నిమగ్నమయ్యారు. పలు జిల్లాలో వర్షాలు పడుతాయని వాతవరణ శాఖ అధికారులు పెర్కోనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరం అవుతుండడంతో అధికార యంత్రంగం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాలో పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తున్నారు. జిల్లాలో మొత్తం 240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుండగా ఇందులో మహిళ సంఘాలకే 191 కొనుగోలు కేంద్రాలను అప్పగించారు. ప్రాథమిక సహకార సంఘాల ఆద్వర్యంలో 42, మెప్మా ఆద్వర్యంలో 6, డిసిఎంఎస్ ద్వారా 1 మొత్తం 240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలో 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు తగిన విదంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఒక లక్షా 78 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చర్యలు తీసుకుంటున్నారు. ఎండ కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యా కేట్లు, నీడ ఉండేలా ఏర్పా ట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు, వెయిం గ్ యంత్రాలు, అందు బాటులో ఉంచుకోవాలని సూచించారు.



ధాన్యం కొనుగోలు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు కూడ పకడ్బందీగా జరిగేలా వివరాలను నమోదు చేయాలని అధికారులు నిర్ణయించారు. ధాన్యం కొనుగోలు తరువాత రైస్‌మిల్లులకు తరలించేలా వాహనాలను పౌరసరఫరా శాఖ అధికారులు సిద్దం చేశారు. అకాల వర్షాల బారిన పడకుండ ఉండేం దుకు రైతులు సాగు చేసిన వరిని తొందరగా కోతలు కోసేందుకు ఏర్పాట్లు చేసు కుంటున్నారు. ఇప్పటికే ముస్తాబాద్ మండలంలో గూడెం, నామాపూర్, పోత్గల్ గ్రామాల్లో ఐకేపి ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు. అలాగే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణ పరిధిలోని బాలనగర్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి , మల్లారంలో ప్యాక్స్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు.

**- పండించిన పంటలకు మద్దతు దరతో కొనుగోలు చేస్తున్నాం...**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రైతులు పండించిన పంటలకు మద్దతు దర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళలు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందిసు న్నామని తెలిపారు. జిల్లాలోని రైతులకు ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడిం చారు. టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# 11న అపెరల్ పార్క్ లో యూనిట్ ప్రారంభం

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-హాజరుకానున్న నలుగురు మంత్రులు**



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ను రాష్ట్ర మంత్రులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ సందర్భంగా అపెరల్ పార్క్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ నెల 11వ తేదీన శుక్రవారం జిల్లా ఇన్చార్జి మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖల మంత్రులు పార్కులోనే టెక్స్ పోర్ట్ యూనిట్ ను ప్రారంభిస్తారని వెల్లడించారు. మంత్రుల రాక సందర్భంగా ఏర్పాట్లను కలెక్టర్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రారంభమ నంతరం సభ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా చేయాల్సి న ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కావాల్సి న ఏర్పాట్లను రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ వారు బందోబస్తు ఇతర పనులను చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రాధాబాయి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల నాయబ్ తహశీల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ పూజలో పాల్గొన్న కెటిఆర్

**- స్వాములతో కలిసి బిక్ష**

సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 09, ప్రభాతవార్త ః
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన హనుమాన్ పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల





ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు పాల్గొన్నారు. బుదవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ఆద్వర్యంలో హనుమాన్ పూజల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెటిఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ స్వాములతో కలిసి బిక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్పల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
వేసవి కాలంలో ప్రయాణికులకు, కలెక్టరేట్‌కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని, చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీ, సామాజిక అణచివేత, వివక్షల అంతంకై పోరాడుదాం

### -ఎస్సిఇయు ఆర్జీ I అధ్యక్షులు ఆరెపల్లి రాజమోళి

గోదావరిఖని, ప్రభాతవార్త:




శ్రమ దోపిడీ, సామాజిక అణచివేత, వివక్షల అంతంకై పోరాడుదామని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీ 1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమోళి పిలుపునిచ్చారు. సామాజిక ఉద్యమాలను బలపరిచేందుకు ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని ఉద్యోగుల నుంచి!! సిఐటియు ఫిట్ కమిటీ బృందం బుధవారం విరాళాలు సేకరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణచివేత వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండు శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష ్యంతో సిఐటియు తన ఆవిర్భావం నుంచి పని చేస్తున్నదని అన్నారు. సామాజిక అణిచివేత, కులవివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటలతో శ్రామిక వర్గ ఐక్యత కోసం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 6 నుంచి 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ నిర్వహించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని, ఈ క్యాంపియన్‌లో సిఐటియు అనుబంధ సంఘాలన్నీ భాగస్వాములు కావాలని, రాష్ట్ర కార్మిక వర్గంలో సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ సింగరేణిలో విజయవంతం చేయాలని ఎస్సిఇయు ఆర్జీ 1 బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగస్తులలో సామాజిక న్యాయం కోసం, కులవివక్ష అంతం కోసం పోరాడుతున్న సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు మరిన్ని ఉద్యమాలు నిర్మించేందుకు, సామాజిక ఉద్యమ నిధి సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఆర్జీ 1 సహాయ కార్యదర్శి జెల్ల గజేంద్ర, బోగ్గారం శ్రీనివాస రావు, పిట్ సెక్రటరీ జంగపల్లి మల్లేష్, సిహెచ్.దేవేందర్, మునుకుంట రామన్న, శివ తదితరులున్నారు.

## కంటి ఆపరేషన్‌కై 45 మందిని తరలింపు

గోదావరిఖని, ప్రభాతవార్త:

కంటి ఆపరేషన్ అవసరమున్న 45 మందిని హైదరాబాద్ నాన్నక్రాంగూడలోని సంకర ఐ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆలయ ఫౌండేషన్ నాయకులు లంక సురేష్ తెలిపారు. మార్చి 25న రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 45 మందిని గుర్తించి బుధవారం ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి పేద ప్రజలకు సేవ చేయాలని ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారని, ఇందులో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సిఇఓ తీట్ల రమేష్ బాబు, కీర్తి నాగార్జున, ఎల్.సురేష్, డి.సుకుమార్, ఎల్.వెంకటేష్, బి.కిరణ్, జి.సదానందం, రాజకుమార్ తదితరులున్నారు.

## మహిళలకు షీ టీం అవగాహన సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:



షీ టీం ఇన్‌ఛార్జి, ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని మహిళా స్వశక్తి సంఘంలోని మహిళలకు షీ టీం అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపడకుండా 6303923700 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్స్ బారీన పడుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి!! సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మోనిక, సురేష్, సిఓ శ్వేత, అధ్యక్షురాలు తిరుమల, ఆర్‌పి ధనలక్షి ్మ తదితరులున్నారు.

## 11న మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను జయప్రదం చేయండి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 11న నిర్వహించే శ్రీ మహాత్మ జ్యోతి బా పూలే జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఈ నెల 11న ఉదయం 10.30 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించు మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశం పరీక్ష కోసం 23లోపు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 23లోపు గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని 35 గురుకుల జూనియర్ కళాశాలలో 202526 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కొరకు తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ టి.జి.ఆర్.జె.సి సిఈటి 2025 నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 బాలుర, 20 బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు దరఖాస్తు తీసుకోవడానికి అర్హులని, ఈ నెల 23 లోపు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని, మే 10న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఎంపిసి, బైపిసి, ఎమ్మెల్సీ గ్రూపులో కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు పొందుతారని, ప్రవేశ పరీక్షల్లో మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని, 1496 ఎంపిసి, 1440 బైపిసి, 60 ఎంఈసి సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారని, ఇతర వివరాలు కోసం 040-24734899 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న మంత్లీ గ్రేడ్ ఉద్యోగులు లోవర్, హైయర్ టైప్ క్వార్టర్ కౌన్సిలింగ్‌ను స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ 1 ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్ హాజరయ్యారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్‌లో సిఎంసి, ఎస్‌సి, బిసిహెచ్, డి, టి2, ఎంబి, ఎస్‌టి 2 టైప్ క్వార్టర్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అర్హత, గ్రేడ్, పదవీని బట్టి క్వార్టర్‌లను కేటాయించామని, క్వార్టర్ కౌన్సిలింగ్‌ను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, హనుమంత రావు, పిఒఎ దేవా చారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## అధికారుల బృందం పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో మూతపడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ పరిసర ప్రాంతాల్లో సుమారు 6.26 హెక్టార్ల విస్తీర్ణంలో 7 ట్యాంకుల నిర్మాణం కోసం అనువైన స్థలాలను అధికారుల బృందం బుధవారం పరిశీలించింది. ఇటీవల సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం సింగరేణి నీటిబిందువు జల సింధువు విశిష్ట కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు, అభివృద్ధి భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక నీటి కుంటలుగా మూత పడిన ఓసి సంపులు, ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటు, సహజ చెరువులు, కుంటల్లో నీటి నిల్వకు చర్యలు, జీవావరణ వృద్ధికి, జలచరాలు, పశుపక్ష్యాదుల పెరుగుదలకు చేపట్టటం జరిగింది. ఇందులో భాగంగా అధికారుల బృందం అనువైన స్థలాలను పరిశీలించారు. త్వరలో గుర్తించబడ్డ ప్రదేశాలలో వాటర్ ట్యాంక్‌లను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్‌సి సివిల్ వర వరప్రసాద్, ఏరియా సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్ తదితరులున్నారు.

## బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బూత్ స్థాయిలో బిజెపి బలోపేతానికి క్రియాశీలక కార్యకర్తలు ముఖ్య భూమిక వహించాలని,తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలని అన్నారు.ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన బిజెపి సంస్థాపక వేడుకల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన క్రియాశీలక సభ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సంస్థాపక వేడుకలు ఈనెల 12వ తేదీ వరకు నిర్వహించాలని,దానిలో భాగంగా ఛలో గావ్ ఛలో బస్తి పేరిట ప్రజలకు దగ్గరయ్యేలా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టాలని,కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యపరచాలని రాష్ట్ర పార్టీ సూచించిందని ఆ దిశగా కార్యకర్తలు కీలకంగా పని చేయాలని కోరారు.ప్రజా సమస్యల పై ఆందోళనలు చేపడితేనే ప్రజలకు దగ్గర అవుతామని,క్షేత్రస్థాయిలో పార్టీ విజయానికి ఆ పోరాటాలు దోహదపడుతాయని కార్యకర్తలకు ఉద్బోధించారు.కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా ఏకతాటిపై పని చేయాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా పార్టీ గుర్తిస్తుందని తేల్చి చెప్పారు.ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కూడా ప్రతీ గ్రామంలో బిజెపి పక్షాన చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతిబసు,బిజెపి సంస్థాపక వేడుకల నిర్వహణ కమిటీ కన్వీనర్ పెద్దల ఐలయ్య, కో కన్వీనర్లు వేల్పుల ఓదెలు,కొల్లూరి స్వామి,తీగల అశోక్,భూసారపు రవీందర్ గౌడ్,దొడ్ల రాజయ్య,బండారి రమేష్,గుంటి అశోక్,నల్ల గంగారెడ్డి,మేరుగు కనకయ్య,కంచి శ్రీనివాస్,పెసరు అంజయ్య,పొన్నం వెంకటేష్ గౌడ్, బొడిగె లక్ష ్మణ్,నాగులపల్లి సాగర్, కళ్లేపల్లి అంజి,అభిషేక్,పెసరు రాజు,రంగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ చేసిన కొలుముల ఫౌండేషన్

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన కంపెల్లి దుర్గమ్మ మరణించిగా వారి కుమారులు కాంపెల్లి శ్రీనివాస్,నగేష్ లకు అబ్బాపూర్ గ్రామ ఫౌండేషన్ సభ్యులు కొమ్మ రాజేశం 50 కేజీల బియ్యం అందించడం జరిగింది.అబ్బాపూర్ గ్రామ ప్రజలు దామోదర్ సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేల్పుల నాగరాజు,యాదవ సంఘం జిల్లా కార్యదర్శి కొమ్మ రాజేశం,జక్కనీ మల్లేశం,పెద్దిరెడ్డి కృష్ణ రెడ్డి,గొడిశెల నర్సయ్య,మారం నాగరాజు,కత్తెర్ల కొమురయ్య,సంబోజీ శంకరయ్య,సీపెల్లి అంజయ్య,గడమల్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి క్రియాశీల సభ్యులతో సమావేశం

కొనరావుపేట, ప్రభాతవార్త.

బిజెపి కొనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీల సభ్యులతో పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు హాజరై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఆసరి దేవ రాజు, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు జవాజి తిరుపతి, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్, వైస్ ఎంపిపి రవీందర్, బిజెవైఎం మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఎండపల్లి ,ప్రభాతవార్త:

మండలంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది, వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ తెలిపిన కథనం మేరకు గొడిశెలపేట గ్రామనికి చెందిన అల్లే లచ్చయ్య(58)అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తాడు,అతనికి గత 15 సంవత్సరాలుగా శరీరంలో కుడి భాగం వైపు నొప్పి తో బాధపడేవాడు,వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందినప్పటికీ తన ఆరోగ్యం బాగు కాలేదు,దీంతో జీవితం పై విరక్తి చెంది సోమవారం రాత్రి గడ్డి మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు, హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నా సమయంలో మృతి చెందాడు.మృతుడికి ఒక కుమారుడు(20),కుమార్తె(18)కలిగి ఉన్నారు.మృతుని భార్య అల్లె విజయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సుస్థిర అభివృద్ధి సాధనలో బండపల్లి గ్రామపంచాయతీకి ప్రత్యేక గుర్తింపు

### రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు
### జిల్లాలో మొదటి స్థానం

**చందుర్తి ,ఏప్రిల్౦9;** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతిలో బండపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక గుర్తింపు సాధించింది. 20222023 సంవత్సరానికి గాను అభివృద్ధి లక్ష్యాల పురోగతి సాధనలో రాష్ట్రస్థాయిలో పదవ స్థానం లో నిలవగా, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం. సుమారు తొమ్మిది ప్రామాణిక అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బండపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేకతను సాధించుకుంది.రాష్ట్ర జిల్లా స్థాయిలో పురోగతి సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, అప్పుడు సర్పంచ్ గా పనిచేసిన న్యాత విజయ జార్జి, పంచాయతీ కార్యదర్శులు రమేష్ ను పలువురు అభినందించారు.

## గ్రామాలకు చెరువులే జీవనాధారం

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల రూరల్, ఏప్రిల్ ౦9, ప్రభాతవార్త :** గ్రామాలకు చెరువులే జీవనాధారమని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ఊర చెరువుకు రూ. 1.18కోట్ల వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చెరువులకు మరమ్మ తులు చేయడం వలన నీటి నిల్వ సామర్థం పెరుగడంతో పాటు ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం పెరుగు తుందన్నారు. దీంతో పంట పొలాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మి నర్సింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్ మర్రి శ్రీకాంత్, నడింపల్లి గోపాల్, గుత్తా రవీందర్ రెడ్డి, మేడబోయిన శ్రీను, గంగాపురం వెంకన్న, అనంతుల శంకర్, నడింపల్లి నర్సింహ, పెద్దగోని మల్లయ్య, సాగర్ల యాదయ్య, ఉయ్యాల నవీన్, బద్దుల యాదయ్య, జల్లెల నర్సింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు నిర్మలా సీతారామన్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి బహిరంగ లేఖ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరల తగ్గుదలకు అనుగుణంగా పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడంతోపాటు కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుంకాన్ని ఉపసంహరించుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి నిర్మల సీతారాముకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి బుధవారం లేఖ రాశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సహజ ఇంధన వనరులు అందుబాటులో లేకపోవడంతో మూడొంతుల ఇంధన వనరులు ఇతర దేశాలపై ఆధారపడి దిగుమతి చేసుకుంటుండడంతో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదల భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల జీవన విధానంపై ప్రభావితం అవుతోందని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు ఆ మేరకు పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం లీటరు పెట్రోల్ డీజిల్ పై ఎక్సైజ్ సుంకం రూ.2 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంతో పెట్రోల్ డీజిల్ ధరలు మరింత పెరగడంతో దేశీయంగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులపై మరింత భారం పడే అవకాశం ఉంది. 2013లో అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 110 డాలర్లు ఉండగా లీటరు పెట్రోల్ కు రూ.80. డీజిల్ రూ.55 ఉండగా ప్రస్తుతం 2025లో క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 60 డాలర్లకు తగ్గినప్పటికి పెట్రోల్ ధర లీటరుకు రూ.107 డీజిల్ రూ.95గా పెరగటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది 2022 నుండి అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధరలు పతనమవుతున్నప్పటికి దేశీయంగా ధరలు మాత్రం తగ్గడం లేదు అని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరల పెంపునకుతోడు వంట గ్యాస్ సిలిండర్ బుడ్డిపై కూడా రూ.50/ పెంచటం ఇది సామాన్యులపై బారమని అన్నారు అంతర్జాతీయ మార్కెట్ లో ధరల పెరుగుదల తగ్గుదలకు అనుగుణంగా దేశీయం పెట్రోల్ డీజిల్ ధరల్లో మార్పులు చేసుకునేవిధంగా ధరల నియంత్రణ నియంత్రణ కమిటీ వెలుసుబాటు కల్పించింది నాలుగేళ్ల కనిష్టస్థాయికి క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు ఆ మేరకు ధరల తగ్గుదల ప్రయోజనం వినియోగదారులకు అందాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకపోగా అదనంగా ఎక్సైజ్ సుంకం పెంచి సామాన్యులపై భారం మోపుతోంది కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై విధించిన ఎక్సైజ్ సుంకం పెంపును కుకింగ్ గ్యాస్పై పెంచిన రూ.50/ అదనపు భారాన్ని కూడా తక్షణమే ఉపసంహరించుకోవడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరల తగ్గుదలకు అనుగుణంగా పెట్రోల్ మరియు డీజిల్ ధరలు సైతం తగ్గించి ఇంధన ధరలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తగు చర్యలు చేపట్టేందుకు చొరవ చూపగలరని కోరారు

## నర్రా రాఘవరెడ్డి జీవితం ఆదర్శప్రాయం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త*

సీపీఎం సీనియర్ నేత, శాసనసభ పక్ష మాజీ నేత నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి రాజకీయ నాయకులకు, యువతకు ఆదర్శప్రాయం అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి, వెలిమినేడు గ్రామాల్లో నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా రాఘవరెడ్డి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడు రాఘవరెడ్డి అన్నారు. ప్రజా ఉద్యమాలే పరమా వధిగా రాఘవరెడ్డి అనునిత్యం పోరాడుతూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. సామాన్య కార్యకర్త నుంచి సర్పంచ్, ఆరు పర్యాయాలు నకిరేకల్ ఎమ్మెల్యేగా ఎన్నికై నిస్వార్థ సేవలందించి, అన్ని వర్గాల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాల రాజకీయ నాయకులకు యువతకు రాఘవరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, జెల్లల పెంటయ్య, మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, నెలికంటి నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహా, పంది నరేష్, మాదరగోని వెంకన్న, కోనేటి రాములు, కందగట్ల గణేష్, అరూరి శంభయ్య, వెంకటరామయ్య, బుచ్చిరెడ్డి, బూరుగు క్రిష్ణవేణి, కార్యదర్శి శ్రీను, వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్రా కిశోర్ రెడ్డి, రమేష్, శేఖర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.రాఘవరెడ్డి పాటల సీడీ ఆవిష్కరశాసన సభాపక్ష నేత నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కవి ఏబూషి నరసింహ ఆధ్వర్యంలో నర్రా రాఘవరెడ్డి పేరిట రూపొందించిన పాటల సీడీని బుధవారం మండలంలోని వట్టిమర్తిలో చింతపల్లి కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సినీగేయ రచయిత అభినయ శ్రీనివాస్, గేయ రచయిత అంబటి వెంకన్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల్లోని ప్రజల కష్టాలను స్వయంగా చూసిన రాఘవరెడ్డి పల్లె సుద్దుల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానా లను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరిచేవారని సేవలను కొనియాడారు. పాటల నిర్మాణానికి సహకరించిన నర్రా ప్రవీణ్ రెడ్డి, నర్రా వేణుగోపాల్ రెడ్డిలను వారు అభినందించారు.

## ఘనంగా అమరవీరుల సంస్మరణ సభ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని వి కె బి గార్డెన్స్ లో అమరవీరుల సంస్మరణ సభ బుధవారం నిర్వహించారు . ఈ సభలో అమరులైన రామన్న, గోపన్న ముదిగంటి జితేందర్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా పాల్గొన్న జిన్న సత్యనారాయణ మాట్లాడుతూ రామన్న, గోపన్న ,ముదిగంటి జితేందర్ రెడ్డి, మధుసూధన్ గౌడ్ వీళ్ళందరూ దేశభక్తి ధ్యేయంగా జాతీయతే ఊపిరిగా వారు నమ్మిన సిద్ధాంతం కోసం భారతమాత ఒడిలో ప్రాణాలు అర్పించిన అమర వీరులు అని అన్నారు. ముఖ్యంగా ముదుగంటి జితేందర్ రెడ్డి ఎ బి వి పి లో చురుకైన విద్యార్థి నాయకుడు గా ఎదిగి 1984 లో బి జె పి లో జాతీయ స్థాయి నాయకుడుగా ఎదిగిన ఘనత జితేందర్ రెడ్డి ది ,తిరుగు లేని నాయకుడు గా ఎదుగుతున్న జితేందర్ రెడ్డి తమ ఉనికికే ప్రమాదం అని భావించిన నక్సలైట్లు 1987 ఏప్రిల్ 9 న ఆ వీరున్ని బలిగొన్నారన్నారు. జితేందర్ భౌతికంగా లేకున్నా మా మనసుల్లో చిరకాలంగా నిలిచే ఉంటాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి రవీందర్ రెడ్డి, రాచకొండ శ్రీరాములు, రిటైర్డు ఎంఈవో మహిపాల్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు భరతీష్వర్, ఎ సి స్ రాజు , కొండా వేణు, నరేందర్ రావు, బొనగిరి దేవయ్య, కృష్ణ రెడ్డి, ప్రభాకర్ రావు, హరి అశోక్, నల్ల రవి, చంద సుఘునాకర్ రావు, రామలింగ రెడ్డి,మ్యానా మహేష్, అన్నల్దస్ మురళి, ప్రసాద్ రావు, సంజీవ్ రావు, దశరథ్ రెడ్డి, చిట్ల గంగాధర్, బోయినీ పద్మాకర్, సంపూర్ణ చారి,పుప్పాల సత్యనారాయణ, సిపెల్లి రవీందర్, లింగంపెట శ్రీనివాస్, పోచామల్లు, విద్య సింగ్ , మల్లీశ్వరి, ఉత్కూరి శ్రీనివాస్ రెడ్డి, నారేందుల శ్రీనివాస్, బొయిని పద్మాకర్, , సూర్య ప్రకాష్, రాజ మల్లయ్య, దశరథ రెడ్డి, ముస్కరి బాలాజీ, అశోక్ జీ, సంపత్ రావు, చీటీ శేకర్ రావు, కిషోర్ సింగ్, గాధాసు భూమయ్య, బశెట్టి ప్రభాకర్, అల్లాల భగవంతు రావు, ఎడమల వెంకట్ రెడ్డి, కరుణాకర్, కమలాకర్ రావు, సింగం గంగాధర్,పిల్లి బాలకృష్ణ, బాశెట్టి దుబ్బరాజం, బడే శంకర్, లింగాల శ్రీకాంత్ రావు, కట్ట విజయ్,నవ్వాత్ సురేష్, మాడిషెట్టి మల్లేశం, బిక్షపతి, కుంటాల కిషన్, కొత్తకొం బాలయ్య, బండారి మల్లికార్జున్, చొప్పరి రాజు, నల్ల నారాయణ రెడీ, గంద్ర ప్రవీణ్ రావు, నాగరాజు, గంగాధర్, శ్రీనివాస్, దుబ్బాక రమేష్, బండి సత్యనారాయన, జనార్ధన్ రెడ్డి, సంపత్ రావు, భోగ దెవన్న,మూసిపట్ల లక్ష్మీనారాయణ, చందు, సాయి, అరుణ్, సతీశ్, గజాజు సంతోష్, జ్ఞానేశ్వర్, బిట్టు, వికాస్, పరంథం, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ కొని వాహనదారుడికి గాయాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో ద్విచక్ర వాహదారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన కందుకూరి తిరుపతి గొల్లపల్లి నుండి జగిత్యాల వైపు వెళ్తుండగా జగిత్యాల నుండి ధర్మారం వైపు వేగంగా వెళుతున్న కారు,హెచ్ పి పెట్రోల్ పంపు ముందు బలంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వాహన దారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికులు 108 అంబులెన్స్ లో జగిత్యాలకు తరలించారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహశీల్దార్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 9*

మండలంలోని వివిధ గ్రామాలైన నార్కట్‌పల్లి, బాజకుంట, తుమ్మల గూడెం, చిప్పలపల్లి, తిరుమలగిరి, మాండ్ర, గ్రామాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు వంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల తహశీల్దార్ వెంకటేశ్వర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి ప్రారంభించారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచు కోవాలని. దళారుల బారిన పడకండా ఉండాలని వారు రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు,మండల వ్యవసాయ అధికారులు,ఆర్ ఐ తరుణ్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు , ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.